ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 14, ఆగస్టు 2026 16 పేజీలు



# మంత్రి తుమ్మల అరుదైన రికార్డు

రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు 21సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ

నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం

4 ప్రభుత్వాల సాక్షిగా ఒకే గౌరవం..

ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ ప్రభుత్వాల్లో మంత్రి

2వ పేజీలో...



# సీతారామ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

## నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ

సీతారామ ప్రాజెక్టు పనులపై సుదీర్ఘ

మూడో నుంచి నాలుగో పంప్ హౌస్ మధ్యలో 532 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి

2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

**రూ.45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి...**

మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ.45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల



# నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి

వన్యప్రాణుల వేటగాళ్ల ఉచ్చులో విద్యుత్‌షాక్‌తో మృతి..

అటవీ ఉద్యోగ సంఘాల డిమాండ్

కొత్తగూడెం, ఆగష్టు 13 ప్రభాతవార్త

అడవులను, ప్రభుత్వ అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్బీఓ) నవీన్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని అటవీశాఖ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని నవీన్ మృతి చెందడం అత్యంత విషాదకరమని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన

సీఎస్‌లో



# జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి, విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే, వినియోగదారులకు సరఫరా మార్గాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.నేర సమీక్షాసమావేశం గురువారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టి బాధితులను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమని అన్నారు.



2వ పేజీలో...

# ఏడాది నిండని కార్పొరేషన్‌ను చిదిమేయకండి

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగష్టు 13 ప్రభాతవార్త

కొత్తగూడెం కార్పొరేషన్‌ను అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు అర్హత సాధించేలా కృషి చేశామని, అభివృద్ధి పనుల డీపీఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని కొత్తగూడెం



సీఎస్‌లో...

## సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

**సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల**

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్ని సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పైప్ లైన్ నిర్మాణం పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ములకలపల్లి మండలం కమలాపురంలోని మూడో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట మండలం లోని నాలుగో పంప్‌హౌస్ వరకు కాలువ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే నాలుగో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలను కాలువల ద్వారా అందించే ప్రతిపాదనలకు బదులుగా పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి, నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు. జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి...జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కొనసాగితే ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతుల పంటలను రక్షించేందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా మరోసారి సాగునీటిని విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనులను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

## ఎక్సైజ్ డిసి సోమిరెడ్డికి మద్యం వ్యాపారి గణేష్ బెదిరింపులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన డిసి

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త



మద్యం రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నానంటూ అనేక మంది దగ్గర పెట్టుబడుల రూపంలో భారీ నగదును తీసుకుని రూ.35 కోట్లకు ఐపి పెట్టిన కొండపల్లి గణేష్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డిని బెదిరింపులకు గురి చేయడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. సోమిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నారంటూ.. తన మద్యం షాపులను ఇతరులకు కేటాయించారంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎక్సైజ్ డిసి సోమిరెడ్డి వాట్సాప్ కు మెసేజ్ లు చేస్తూ.. నీ అంతు చూస్తాను అంటూ గణేష్ బెదిరింపులకు దిగాడని ఎక్సైజ్ డిసి సోమిరెడ్డి ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ ఓ మద్యం షాపు అతని పేరు మీదే ఉందని స్టాక్, బ్యాంక్ ట్రాన్సాక్షన్ అతని పేరుతోనే నడిపిస్తున్నారని సోమిరెడ్డి తెలిపారు. తన అధికారిక సెల్ ఫోన్ వాట్సాప్ కు ఈనెల ఎనిమిదో తారీకు రాత్రి వరుసగా గణేష్ మెసేజీలు పంపించాడని తెలిపారు. ఈ విషయమై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను కలిసి విషయం తెలిపానని ఆయన సూచన మేరకు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు డిసి సోమిరెడ్డి తెలిపారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### మొదటి పేజీ తరువాయి..



పాఠశాలలు, కాలేజీల లో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సమాజిక మాధ్యమాల అతిగా వాడకం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్, గేమింగ్ యాప్‌ల ద్వారా నేరగాళ్ల మైనర్ పిల్లలతో స్నేహం చేస్తున్నారని, పిల్లలను ప్రేమ పేరుతో నమ్మించి, లోబరుచుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ఫోటోలు సేకరించి వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనివల్ల పోక్సో కేసు ఫిర్యాదులు సైతం పెరుగుతున్నాయని అన్నారు. పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, వాహనదారులు వేగ పరిమి తులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరిని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

చోరీ సొత్తు రికవరీ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయడానికి సాంకేతికతను, ప్రత్యేక బృందాలను ఉపయోగించాలని, అదేవిదంగా రాత్రి గస్తీని పెంచడం, సీసీ కెమెరాల నిఘా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యా దవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, సారంగ పాణి, నరసింహారావు, మహేష్, సాంబరాజు, సత్య నారాయణ, సర్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అనాధశరణాలయంలో జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

రుద్రంపూర్, ఆగష్టు 13 ప్రభాతవార్త



ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ 74 వ పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్స్ లలో చెట్లు నాటడం జరిగింది. అలాగే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధ ఆశ్రమం నందు కేక్ కట్ చేసి వృద్ధులకు పిల్లలకు ఇవ్వడంతోపాటు అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్, బ్రాంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల అరుదైన రికార్డు

**రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టం**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు 21సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ**

**నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం**

**4 ప్రభుత్వాల సాక్షిగా ఒకే గౌరవం..**

**ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ ప్రభుత్వాల్లో మంత్రి**

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో అరుదైన రికార్డు ఒకటి ఇప్పుడు తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరిట లిఖితం కానుంది. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు.( పజాస్వామ్యంలో దేశంలో రాజకీయాల్లో పార్టీలు మారతాయి... ప్రభుత్వాలు మారతాయి... కానీ ఒక నేత పట్ల ప్రజావిశ్వాసం మాత్రం చెక్కుచెదరలేదు! తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయంలో ఇది అక్షర సత్యం. ఈ నేపథ్యంలోనే స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ చేసే గౌరవం వరుసగా ఆయనకే దక్కుతూ వస్తోంది. ఇప్పటికే 20సార్లు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న తుమ్మల, ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21వసారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఇదొక సరికొత్త ఘట్టంగా నిలవనుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయడం ప్రతి నేతకూ లభించే గౌరవం. అలాంటి అరుదైన అవకాశం తుమ్మలకు ఏకంగా 20 సార్లు దక్కడం, ఈనెల 15న 21వ సారి దక్కనుండటం విశేషం.



**నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు**

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తుమ్మల నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలోనే మంత్రి పదవి చేపట్టారు. అప్పటి నుంచి దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల్లో మంత్రిగా వ్యవహరించారు. మైనర్ ఇరిగేషన్, రోడ్లుభవనాలు, ప్రొహిబిషన్‌ఎక్సైజ్, మేజర్‌మైనర్ ఇరిగేషన్ వంటి కీలక శాఖలను నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీ గా...**

రాజకీయ ప్రస్థానంలో తుమ్మల ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీ గా గెలుపొందారు. ఈ సుదీర్ఘ ప్రజాజీవితంలో మంత్రిగా ఉన్న దాదాపు ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసిన ఘనత ఆయనది. వేర్వేరు రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వాల మార్పుల మధ్య కూడా ఈ గౌరవం వరుసగా దక్కడం ఆయన సుదీర్ఘ ప్రజాజీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**20 సార్లు జెండా ఆవిష్కరణ.. ఇప్పుడు 21వ సారి**

1985 నుంచి 1989 వరకు ఐదుసార్లు, 1995 నుంచి 2003 వరకు తొమ్మిదిసార్లు, 2015 నుంచి 2018 వరకు నాలుగుసార్లు, 2024, 2025 సంవత్సరాల్లో ఒక్కోసారి చొప్పున ఇప్పటివరకు 20 సార్లు తుమ్మల నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు 15న 21వసారి ఈ గౌరవం దక్కడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 15న త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు, తన సొంత ప్రాంతానికి ఆనుకుని ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బాధ్యత దక్కడం విశేషంగా చెప్పుకోవచ్చు.

**రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం...**

పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధిగా తన స్థానాన్ని పదిలంగా నిలుపు కుంటూ వస్తున్న తుమ్మల నాగేశ్వరరావు రికార్డు, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైనదిగా విశ్లేష కులు అభివర్ణిస్తున్నారు. నలుగురు ముఖ్యమంత్రుల పాలనా కాలాల్లో ప్రభుత్వం తరఫున జాతీయ పతాకావిష్కరణ చేసిన అనుభవం చాలా తక్కువ మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. ఈ కోణంలో చూస్తే, తుమ్మల నాగేశ్వరరావుది నిరాటంకమైన, స్థిరమైన రాజకీయ జీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**ఇప్పటివరకు తుమ్మల జాతీయ పతాకావిష్కరణ చేసిన సంవత్సరాలు**

1985, 1986, 1987, 1988, 1989, 1995, 1996, 1997, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2015, 2016, 2017, 2018, 2024, 2025

## ఏఐసీసీ కార్యదర్శి సావత్‌ను కలిసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల

వైరా టౌన్ ఆగస్టు 13 (ప్రభాతవార్త)



గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సచిన్ సావత్‌ను పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు గురువారం కలిశారు. ఈ నల్గొండ పార్లమెంట్ పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీ ఎన్నికలపై నివేదికను సచిన్ సావత్‌కు అందజేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత పరిస్థితిపై సమగ్ర నివేదికను కూడా సమర్పించినట్లు కట్ల రంగారావు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, రాబోయే కార్యక్రమాలపై చర్చించినట్లు కట్ల రంగారావు తెలిపారు.

## మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.



వైరా టౌన్ ఆగస్టు 13 (ప్రభాతవార్త)

వైరా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి,కోశాధికారి,బట్ట కృష్ణ , కాకాటి వినోద్, తేలపుట్ట ప్రసన్న లు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, రాష్ట్ర నాయకుడు దేవర నాగరాజు చేతుల మీదుగా గండగలపాడు సాయిబాబా ఆలయం పైన నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, రాష్ట్ర నాయకుడు దేవర నాగరాజు మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్ల సంక్షేమ యూనియన్ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణం, రుణ సదుపాయం కల్పించాలని కోరారు. రాష్ట్ర అసోసియేషన్ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కుటుంబ భరోసా పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి ఫోటోగ్రాఫర్ భరోసా పథకంలో సభ్యులుగా సద్వినియోగం చేసుకునేందుకు చేరాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్ట కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కాకటి వినోద్ కుమార్, కోశాధికారి తేలపుట్ట ప్రసన్న లకు ఘన సన్మానం చేశారు. అలాగే గౌరవ అధ్యక్షులు ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, కుటుంబ భరోసా ఇన్చార్జ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ముత్యాల నాగేశ్వరరావు, ప్రవీణ్, తెల్లపుట్ట నాగేశ్వరరావు, యల్లపల్లి రవి, తాండ్ర శీను, గొడ్డ ప్రశాంత్, తడికమల్ల వెంకటేశ్వర్లు, అయ్యప్ప, పమ్మి రాజు, బాబు,పమ్మి దావీదు, ఆదూరి ప్రేమ్ కుమార్, ఆనంద్, అక్రమ్, సతీష్, ఆదూరి కిరణ్, అనిల్, ఉదయ్, వంశీ, మహేష్ తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భరోసా



కారేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఉండాలని కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి అన్నారు. విశ్వనాథపల్లి గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన మహిళా రైతు వద్దే ఉమా సంతాప సభ గురువారం నిర్వహించారు. ఉమా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమస్యలను ధైర్యవంతంగా ఎదుర్కొనే మనోబలం ఉండాలన్నారు. మృతురాలుకు ఇద్దరు కూతుర్లు తల్లిని కోల్పోయిన ఆడబిడ్డలను దగ్గరకు తీసుకొని ఓదార్చి ధైర్యం చెప్పారు.అకాల మృతి చెందిన తమ తల్లి మీపై పెట్టుకున్న కలలను సాకారం చేసి ఆమె ఆత్మకు శాంతిని కలిగించ చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు జిల్లా యువజన నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, నాయకులు తాత వెంకటేశ్వర్లు,తాత ఉపేందర్, సురపరెడ్డి రవీందర్ రెడ్డి, చాగంటి కోటయ్య,తమ్మిని ముత్తయ్య,దొంతు దాసు, వద్దే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువు మృతదేహం లభ్యం..

కూసుమంచి, ఆగస్టు 13 (ప్రభాతవార్త) :



మండల కేంద్రంలోని శివాలయం పరిసరాల వద్ద స్థానిక రజక బజార్ వెనుక గల పొలంలో నెల్లూరి వెంకటేశ్వర్లు అనే రైతు గురువారం తన పొలం దున్నుతుండగా నవజాత మగ శిశువు మృతదేహం కనిపించింది. వెంటనే సదరు రైతు అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వగా కూసుమంచి ఎస్ఐ దివ్యశ్రీ, మండలవైద్యాధికారి సాయి కుమార్ తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డాక్టర్ సాయి కుమార్ మాట్లాడుతూ..ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా సమాచారం అందడంతో తాను సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి వెళ్లినట్లు వైద్యాధికారి వెల్లడించారు. పొలాల్లో శిశువు మృతదేహం కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది. ప్రాథమిక పరిశీలన ప్రకారం.. ఎవరో ఇంటి వద్దే అబార్షన్ చేయించుకుని, అనంతరం మృత గర్భస్థ శిశువును పొలాల్లో పడేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే శిశువు మృతికి అసలు కారణం ఏమిటి..? అబార్షన్ ఎక్కడ, ఎవరి ద్వారా జరిగింది..? మృతదేహాన్ని పొలాల్లోకి ఎవరు తీసుకొచ్చి పడేశారు..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కూడా వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఘటనాస్థలిలో పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు డాక్టర్ సాయికుమార్ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతదేహం వయస్సు, మరణానికి గల కారణాలు తదితర అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని వైద్యాధికారి తెలిపారు.

## అల్పాహార కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అపూర్వ ఆదరణ

### ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు

తల్లాడ ఆగస్టు 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అల్పాహార కార్యక్రమానికి విద్యార్థులతో పాటు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు హాజరు కావడంతో మండల వ్యాప్తంగా అపూర్వ ఆదరణ లభించింది గురువారం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఎందుకు శ్రీకారం చుట్టడంతో విద్యార్థులు కూడా ఏం చక్కగా హాజరై అల్పాహారం కార్యక్రమాన్ని స్వీకరించారు గతంలో మధ్యాహ్నం భోజన పథకానికి అంత స్పందన కనిపించకపోయినా అల్పాహారానికి మాత్రం తల్లిదండ్రుల నుండి కూడా సంపూర్ణ మద్దతు లభిస్తుంది ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో 70 శాతం కు పైగా వ్యవసాయ పైనే ఆధారపడటం ఉదయాన్నే తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావడంతో కొంతమేరకు విద్యార్థులు వెనుకబాటుకు గురైన సంఘటనలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించి విద్యార్థుల భవిష్యత్తును గురుతర బాధ్యతతో ఉపాధ్యాయులు అందించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాల్సి ఉంది ఏది ఏమైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలనే ఉపాధ్యాయులకు ఎఫ్.ఎస్.ఏ కార్యక్రమానికి శ్రీకారం చుట్ట దంతో కొంతమంది ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారగా విద్యార్థుల భవిష్యత్తు తమకు ముద్దు అని సెలవు రోజు సైతం పాఠశాల హాజరై బోధించే ఉపాధ్యాయులకు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో గుర్తింపునిస్తాయనిటంలో సందేహం లేదు ఎఫ్.ఎస్.ఎ కార్యక్రమం గత పది సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసినట్లయితే మెరుగైన ఫలితాలు వచ్చాయని కొందరు ఉపాధ్యాయులు వాపోతున్నారు ఏది ఏమైనా ప్రాథమిక విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుంది




## జిపిడిపి పై కేంద్రం కొత్త నిబంధనలు.

పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 13.



గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జిపిడిపి) కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని ఎంపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ.కొత్త నిబంధన లకు అనుగుణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామాల అవసరాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధం, తాగునీరు, రహదారులు,విద్య, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను గుర్తించ నున్నట్లు తెలిపారు.గ్రామ సభలతో ప్రజల నుంచి అభిప్రాయాలు, అవస రాలను సేకరించి వాటిని జిపిడిపిలో పొందుపరచనున్నట్లు అన్నారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించడంతో స్థానికంగా అవసరమైన పనులకు ప్రాధాన్యత కల్పించవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత శాఖల సమన్వ యంతో జిపిడిపి ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఎంపీవో వెల్లడించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి జిపిడిపి కీలకమని,ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇది ఉపయోగపడు తుందని తెలిపారు.

## మండల స్థాయి వ్యాసరచన పోటీలు

.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 13.



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో మండల స్థాయి వ్యాసరచన పోటీలను గురువారం పినపాక జెడ్పీహెచ్‌ఎస్‌లో 8,9, 10వ తరగతుల విద్యార్థులకు నిర్వహించారు.ఈ పోటీలలో మొత్తం 95 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తెలుగు విభాగంలో 40 మంది, హిందీలో 16 మంది, ఇంగ్లీష్‌లో 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరుఏరియాలో పర్యటించిన జిఎం (క్వాలిటీ)

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్తగూడెం రీజియన్ జీఎం (క్వాలిటీ) సుజయ్ మజుందార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా అధికారులతో కలిసి వివిధ విభాగాలను సందర్శించి, బొగ్గు నాణ్యతా ప్రమాణాలు మరియు సంబంధిత అంశాలపై సమీక్ష



నిర్వహించారు.జీఎం (క్వాలిటీ)గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా మణుగూరు విచ్చేసిన ఆయనను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ తన ఛాంబర్లో ఆత్మీయంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఏరియాలో బొగ్గు నాణ్యత పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, ఉత్పత్తిలో నాణ్యతా ప్రమాణాల అమలు గురించి జీఎం రాంచందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి.వెంకటరామారావు, ఏజీఎంలు సిహెచ్.రాంబాబు, ఎస్.రమేష్, క్వాలిటీ హెచ్ఓడి నాగరమేష్, డిజిఎం (సివిల్) జి.శివ ప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ పి.రమేష్, ఐటి మేనేజర్ ఎస్.సురేష్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఎం.రవి శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు**

**జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ వినతి**

బూర్గంపహాడ్,ఆగస్టు 13 (ప్రభాతవార్త): విధి నిర్వహణలో భాగంగా అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ కరెంటు ఉచ్చుకు గురై మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) బానోత్ నవీన్ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు పినపాక ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డ్ మెంబర్ పాయం వెంకటేశ్వర్లును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమ వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చును



తొలగించే క్రమంలో విధి నిర్వహణలో ఉన్న బానోత్ నవీన్ మృతి చెందిన ఘటనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబ సభ్యులకు అండగా నిలిచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అక్రమంగా విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ వేటను అరికట్టేందుకు నిఘా పెంచడంతో పాటు, ప్రమాదకరమైన విద్యుత్ ఉచ్చులను ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని వారు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వ స్థాయిలో తనవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు టి.శోభన్, పి.ఎర్రయ్య, జి. బాబురావు, బి. వెంకన్న, నరేష్, హతిరామ్, శరన్, మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నోలో ఉన్నత విద్యకు అవకాశం

**-ఆగస్టు 16తో ప్రవేశాల గడువు**

భద్రాచలం,ఆగస్టు 13 (ప్రభాతవార్త):




ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)అందిస్తున్న వివిధ విద్యా కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇగ్నో అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డా.వై.వెంకటేశ్వర్లు, ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఇగ్నో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా.కె.వి.రమణారావు విద్యార్థులకు డిగ్రీ, పీజీ,సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు, ప్రవేశ విధానం, విద్యా అవకాశాలపై వివరించారు. ఉద్యోగాలు, ఇతర విద్యా బాధ్యతల కారణంగా రెగ్యులర్ కళాశాలలకు హాజరుకాలేని వారికి ఇగ్నో ద్వారా ఉన్నత విద్య అభ్యసించే అవకాశం ఉందన్నారు. ఆగస్టు 16లోపు దరఖాస్తు ఇగ్నోలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే గడువు ఆగస్టు 16తో ముగియనున్నందున ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

**-21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు**

**-29న హైదరాబాద్‌లో భారీ నిరసన**

భద్రాచలం,ఆగస్టు 13 (ప్రభాతవార్త): ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలలు, విద్యారంగ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని యూఎస్పీసీ నాయకులు మునిగడప రామాచారి, సోడె విజయ్‌కుమార్ తెలిపారు. భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టి తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బడులకు మౌలిక వసతులు కల్పించి, ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరంగా ఉంచాలని కోరారు. మూడేళ్లుగా పీఆర్సీ అమలు చేయకపోవడం, ఆరు డీఏలు పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి సంబంధించిన సుమారు 29 సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ నెల 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో వేలాది మంది ఉపాధ్యాయులతో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే వర్షాకాల సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు.



## ఆది సేవా కేంద్రాల్లో జన్ సునవాయి శిబిరాలు

భద్రాచలం, ఆగస్టు 13(ప్రభాతవార్త):



గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన వారికి అందించడమే లక్ష్యంగా జిల్లాలోని 131 ఆది సేవా కేంద్రాల్లో జన్ సునవాయి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తెలిపారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డీఏ-జేజీయూఏ), పీఎం-జన్‌మన్ కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

**-ఫిర్యాదుల స్వీకరణ.. పథకాలపై అవగాహన:**

శిబిరాల్లో గిరిజనుల నుంచి ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు, సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందని వారిని గుర్తించి, వారికి అర్హత మేరకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సేవలు గిరిజనులకు చివరి అంచు వరకు చేరేలా, ప్రజా కేంద్రిత పాలనను మరింత బలోపేతం చేయడమే జన్ సునవాయి శిబిరాల ప్రధాన ఉద్దేశ్యమని పీవో తెలిపారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆది సేవా కేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులు, ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన అంశాలను శిబిరాల్లో తెలియజేయాలని కోరారు.

## భద్రాచలం టు వాజేడు ప్రధాన రహదారి పటిష్టంగా నిర్మించాలి

**-దుమ్ముగూడెం టిడిపి మండల అధ్యక్షుడు దామోదర్‌రావు డిమాండ్**

దుమ్ముగూడెం,ఆగస్టు 13 (ప్రభాతవార్త):



భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న ప్రధాన రహదారిని పటిష్టంగా నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దుమ్ముగూడెం మండల టిడిపి అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీతారాంపురం గ్రామంలో టిడిపి గ్రామ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం నుండి వాజేడు వరకు శిథిలావస్థగా మారిన ప్రధాన రహదారికి మోక్షం ఎప్పుడా అని ఈ ప్రాంత వాసులు ఎదురు చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రహదారి నిర్మాణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకపక్క ఇసుక లారీల బీభత్సంతో మరోపక్క వరదల బీభత్సంతో ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని వాటిని దృష్టిలో ఉంచుకొని రహదారిని పటిష్టంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి శిథిలావస్థకు చేరడంతో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అయినా ప్రభుత్వానికి చలనం లేదని ఆయన దుయ్యబట్టారు. గోదావరి పుష్కరాలు దగ్గర పడుతున్నాయని పుష్కరాలకు సుదూర ప్రాంతాల నుండి లక్షలాదిమంది ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు రానున్న తరుణంలో రహదారి నిర్మాణాన్ని తొందరగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు కెల్లా వేణు, కొడాలి సుబ్బారావు, కొల్లి గోవింద్, క్రాపా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగల్లపల్లి లిఫ్ట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**-దుమ్ముగూడెంలో నున్న శ్రీ ఆత్మారామచంద్రస్వామి దేవాలయ భూములు కాపాడాలి**

**-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించిన నాగేందర్‌రెడ్డి**

దుమ్ముగూడెం,ఆగస్టు 13 (ప్రభాతవార్త): దుమ్ముగూడెం మండలంలోని ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు ఐటి పరిశ్రమ



వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు బుధవారం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. గాంధీభవన్‌లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ ప్రగల్లపల్లి లిఫ్ట్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అలాగే దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ ద్వారా అనేక గ్రామాలకు త్రాగునీరు అందట్లేదని దుమ్ముగూడెంలో ఉన్న శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారికి చెందిన సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని అట్టి భూమిని దేవాలయానికి దక్కేలా చర్యలు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని మంత్రికి నాగేందర్‌రెడ్డి అందజేశారు.

# జైత్రామ్‌కు మెరుగైన వైద్యం అందించాలి

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 13 ప్రభాతవార్త:**

విద్యుత్ దీపాలు అమర్చుతూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడిన మున్సిపల్ మల్టీ పర్పస్ కార్మికుడు భూక్యా జైత్రామ్ కు ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వైద్యులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగపేట 23వ డివిజన్‌కు చెందిన మున్సిపల్ కార్మికుడు భూక్యా జైత్రామ్ విద్యుత్



స్తంభంపై దీపం ఏర్పాటు చేస్తుండగా జారి కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. బాధితుడిని మొదట కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మంలోని మమత జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న జైత్రామ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నందున ప్రాణాపాయం తప్పించేలా నిపుణులైన వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదానికి గురైన కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని, ఆయన త్వరగా కోలుకోవాలని కూనంనేని ఆకాంక్షి ంచారు.




# కనీస వేతనాల జీవోలను అమలు చేయాలి

## 20న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ప్రదర్శన జయప్రదం చేయాలి

### -టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**




కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని ఆగస్టు 20న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ప్రదర్శన జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అన్నారు. గురువారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టియుసిఐ అనుబంధ సంఘాల సమావేశంలో జి రామయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల జీవోలను అమలు చేయకుండా కార్మికులను బానిసలుగా పనిచేపిస్తున్నారని వారు ఆరోపించారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది కార్మికుల అవసరాల ఆధారిత వేతనంగా ఉండాలని టియుసిఐ డిమాండ్ చేస్తుంది. కార్మికులు జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలతో కూడిన మూడు యూనిట్ల ప్రామాణికతతో శ్రామిక కుటుంబాలను కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. ఈనెల 20న జరిగే ధర్నాన్ని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల వద్ద గ్రూప్ మీటింగులు, ప్రదర్శనలు, కరపత్రాల ద్వారా, విస్తృత ప్రచారం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్, ఏరియా నాయకులు పేరబోయిన వెంకన్న, లెనిన్, రాంబాబు,నరసింహారావు, లచ్చయ్య,బి వెంకన్న, భద్రం, మహేష్, ఈదునూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పాదాల నుంచి పాలు

## రుద్రంపూర్ గౌతంపూర్‌లో భక్తుల సందడి

**రుద్రంపూర్, ఆగష్టు 13 ప్రభాతవార్త:**



రుద్రంపూర్ పరిధిలోని గౌతంపూర్‌లో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆలయంలో రోజువారీగా పూజలు నిర్వహించే శ్రీ సింగర్ శ్రీనివాస్ విజయ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహ పాదాల వద్ద నుంచి పాలు కారుతున్నట్లు గమనించారు. ఈ విషయం క్షణాల్లో గౌతంపూర్, రుద్రంపూర్ పరిసర ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి పాదాల నుంచి పాలు కారుతున్న దృశ్యాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సైతం గౌతంపూర్‌కు చేరుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనను ఆలయ పూజారి, స్థానిక భక్తులు అమ్మవారి మహిమగా భావిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు శక్తివంతమైన దేవతగా తమ నమ్మకమని భక్తులు పేర్కొన్నారు. ఘటన విషయం తెలియడంతో ఆలయం వద్ద భక్తుల రాక పెరిగింది. అయితే అమ్మవారి విగ్రహ పాదాల నుంచి పాలు కారడానికి గల కారణం ఏమిటన్నది మాత్రం స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై శాస్త్రీయంగా లేదా సాంకేతికంగా ఎలాంటి నిర్ధారణ జరగలేదు. దీంతో భక్తుల్లో మాత్రం ఆసక్తి, భక్తిభావం మరింత పెరిగింది. అమ్మవారి పాదాల నుంచి పాలు కారిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆలయానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. విషయం మరింతగా ప్రచారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

# కేశవపురం, బసవతారక కాలనీలో జీపీడీపీ పరిశీలించిన జడ్పీ సీఈఓ

**పాల్వంచ,ఆగస్టు 13,ప్రభాత వార్త**

పాల్వంచ మండలంలోని కేశవపురం, బసవతారక కాలనీ గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపకల్పన,అమలు ప్రక్రియను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.నాగలక్ష్మి ్మ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల్లో జీపీడీపీకి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు,సేకరించిన వివరాలు,ప్రణాళికలో పొందుపరచాల్సి న అంశాలపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి,వాటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాలని సూచించారు.అలాగే నిర్ణీత గడువులోగా వివిధ శాఖల నుంచి అవసరమైన సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించి,ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో డేటా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జీపీడీపీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు.అనంతరం బసవతారక కాలనీ గ్రామపంచాయతీలో సోక్ ఎండ్ డ్రెయిన్ పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ.. వాటి నిర్వహణ,పారిశుద్ధ్య పరిస్థితులు,ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ నాయకులు సిహెచ్.వీరబాబు,కేశవపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం.కృష్ణవేణి,బసవతారక కాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శి అజ్మీర్ రాంబాబు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ నెల 18న జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 13 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన ఉదయం 8:00 గంటలకు చర్ల స్టేడియం, జడ్పీహెచ్ఎస్ స్కూల్ రోడ్లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహీధర్ తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు 26, 27 తేదీలలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్కు జిల్లా తరఫున ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీలను అండర్14, అండర్16, అండర్18, అండర్20 బాల, బాలికల విభాగాల్లో నిర్వహించనున్నారు. ఇందులో 60 మీటర్లు, 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు, జావెలిన్ త్రో, లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 18వ తేదీన ఉదయం 8:00 గంటలకు చర్ల స్టేడియంలో అథ్లెటిక్స్ కోచ్ జె. గిరి ప్రసాద కు రిపోర్ట్ చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం అథ్లెటిక్స్ కోచ్ జె. గిరి ప్రసాద్‌ను 85220 67157 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా ఆబోతుకు అంత్యక్రియలు

**పెనుబల్లి ఆగస్టు,13ప్రభాతవార్త** మండల పరిధిలోని అడిగే మల్లెల గ్రామానికి చెందిన ఆబోతు బుధవారం మండాలపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయి మృతి చెందింది. అడవి మల్లెల గ్రామానికి చెందిన రైతు నెర్సు.రామకృష్ణ రెండు సంవత్సరాల క్రితం తన ఇంట్లో పుట్టిన గిత్త దూడను గ్రామంలో పశుసంపద వృద్ధి కోసం దానంగా ఇచ్చినాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న గిత్త దూడ చనిపోవడంతో రామకృష్ణ కుటుంబ సభ్యులతోపాటు అడవి మల్లెల గ్రామస్తులు అందరూ దుఃఖంలో మునిగిపోయారు. మృతి చెందిన ఆబోతుకు హిందూధర్మం ప్రకారం దైవంగా భావించి గ్రామంలో మేళతాళాలతో ఊరేగించి ఘనంగా దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్త క్వార్టర్స్ ను త్వరగా పూర్తి చేయాలి

**రుద్రంపూర్, ఆగష్టు 13 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్ ఏరియాలో ఉన్న సి టైప్, బి క్లాస్, ఎన్.సి టైప్, ఎన్.బి టైపు, ఏ క్లాస్ క్వార్టర్స్ ను కార్మికులకు ఇవ్వాలని ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ కోరారు. తద్వారా కౌన్సిలింగ్లో ఉద్యోగులకు ఇచ్చే విధంగా కృషిచేసిన సింగరేణి యాజమాన్యానికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ధన్యవాదాలు తెలియజేస్తూ, అలాగే ప్రస్తుతం రుద్రంపూర్ నందు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ పక్కన నిర్మిస్తున్న కొత్త క్వార్టర్స్ ను త్వరగా కార్మికులకు ఇచ్చే విధంగా చూడాలని, కొత్తగూడెం ఏరియా జనరల్



మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మరియు ఐఎన్టీయూసీ నాయకులు అలాగే ఇప్పుడు ప్రస్తుతం టిటు టైప్ క్వార్టర్స్ కిందవి కౌన్సిలింగ్ ద్వారా పైన ఉన్నవి నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఇప్పటివరకు ఇచ్చుచున్నారు అలా కాకుండా టిటు టైప్ అన్ని క్వార్టర్స్ లను నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఇచ్చినట్లయితే క్వార్టర్స్ లో కార్మికులు వారి కుటుంబాలు నివసించినట్లయితే క్వార్టర్స్ శుభ్రంగా ఉండడంతో పాటు ఏరియాలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, అలాగే ఇప్పుడు ప్రస్తుతం ఇస్తున్న ఏ క్లాస్ టైప్ , బి క్లాస్ టైప్ సి క్లాస్ టైప్ క్వార్టర్స్ ను అన్ని క్యాటగిరేల ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని కోరగా... జీఎం సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలియజేశారు.




# బంజారా సంస్కృతికి ప్రతీకగా తీజ్ వేడుకలు

**15 నుంచి 23 వరకు ఘనంగా నిర్వహణ**

**ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి**

**చుంచుపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** బంజారా సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో సర్వం సిద్ధమైంది. బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జేఏసీ జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14న గోధుమలు నానబెట్టే కార్యక్రమంతో వేడుకలకు శ్రీకారం చుడతామని తెలిపారు. 15వ తేదీ నుంచి ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల



నుంచి రాత్రి 10 గంటల వరకు కొత్తగూడెం ప్రగతి మైదానంలో బంజారా సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. తీజ్ వేడుకల్లో సంప్రదాయ పూజలతో పాటు బంజారా నృత్యాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు. బంజారా పండుగలు, ఆచారాలు, సంస్కృతిని భావితరాలకు అందించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తీజ్ వేడుకలను బంజారా జాతికి చెందిన ప్రతి కుటుంబం తమ పండుగగా భావించి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరు నాయక్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కుల సంఘాల ప్రతినిధులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు గుగులోత్ కేశవ్, గుగులోత్ భద్రు, ధరావత్ కృష్ణ, భట్టు మంజుల, అజ్మీరా లైలా, జర్పుల బిక్కులాల్, బానోత్ సైదా, లావుడ్య హన్మంతు, గుగులోత్ రమేష్, గుగులోత్ వినోద్, జాటోత్ భరత్, రమేష్, ధరావత్ నర్సింహా, గుగులోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో కాంగ్రెస్ దూకుడు

**31 పంచాయతీల్లో గ్రామ కమిటీల ఏర్పాటు**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించింది. రాష్ట్ర పీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములిపిరి పెద్దబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మంద హనుమంతు, మండల అధ్యక్షుడు దేవరగట్ల ప్రసాద్ తెలిపారు. గురువారం రేగళ్ల, మైలారం, బంగారుచెలక గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశాలను నిర్వహించారు. గ్రామస్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అన్ని పంచాయతీల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామ శాఖకు అధ్యక్షుడితో పాటు ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, సామాజికంగా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి, ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా పనిచేసేందుకు కమిటీలు కీలకంగా వ్యవహరిస్తాయని నాయకులు అన్నారు. త్వరలోనే మండల కాంగ్రెస్ కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు లోకొట్టి నాగార్జున, పైడ రాజేంద్రప్రసాద్, నాయకులు పూనెం శ్రీనివాస్, వడ్డె సతీష్, మాజీ జడ్పీటీసీ రామకోటి, సర్పంచులు పూర్ణ, ధారావత్ రమేష్, ధారావత్ బుజ్జి, హాతీరాం, మాజీ సర్పంచులు ధారావత్ లక్ష్మణ్, రమేష్, వజ రాజు, నారా నరేష్, పాయం లక్ష్మీనర్సు, రమణారెడ్డి పాల్గొన్నారు.

## సీతక్కను మంత్రి పదవి నుంచి తొలగించాలి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** లంబాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి సీతక్కను మంత్రి పదవి నుంచి తొలగించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీలను కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, లంబాడీల ఆత్మగౌరవం, హక్కులు, సంస్కృతికి భంగం కలిగించే చర్యలను సహించబోమని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క ఆస్తులపై కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని, ములుగు సమ్మక్క–సారక్క జాతర నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. లంబాడీలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి నరేష్ నాయక్, సక్రు నాయక్, గుగులోత్ రమేష్ నాయక్, శ్రీను నాయక్, నగేష్ నాయక్, తిరుపతి నాయక్, బాబులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాంగణ నియామకాల్లో 40 మంది అభ్యర్థులకు అవకాశం

**కళాశాల వైస్ చైర్మెన్ ప్రణవ్ కృష్ణ**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని వివేకవర్ధిని డిగ్రీ !! పీజీ కళాశాలలో గురువారం నాడు జరిగిన ప్రాంగణ నియామకాల్లో 40 మంది అభ్యర్థులు పాల్గొనగా 14 మంది అర్హత సాధించారు అని కలశాల ప్లేస్ మెంట్ అధికారిణి ఉమ తెలిపారు. కళాశాల వైస్ చైర్మెన్ ప్రణవ్ కృష్ణ అర్హత పొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. వివేకవర్ధిని డిగ్రీ అండ్ పిజీ కళాశాల ప్రిన్సిపల్ సతీష్ మాట్లాడుతూ... గతంలో మా కళాశాలలో అనేక ప్రాంగణ నియామకాలు జరిగాయని రాబోవు రోజుల్లో కూడా విద్యార్థులను దృష్టి లో పెట్టుకొని మరెన్నో నియామకాలు జరపబోతున్నామని తెలిపారు. భాగంగా కళాశాల చైర్మెన్ ఎంవీ చౌదరి, కళాశాల డీన్ సాయి కృష్ణ, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్‌లో బ్రహ్మకుమారీస్ స్ఫూర్తి ప్రసంగం

**పాల్వంచ,ఆగస్టు 13,ప్రభాత వార్త:**



మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్‌లో బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు విద్యార్థులకు విలువలు,సంస్కారం, క్రమశిక్షణపై స్ఫూర్తిదాయక ప్రసంగం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సభ్యులు మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి నడవడిక,సంస్కారం ఎంతో అవసరమని తెలిపారు.జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవడం, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయడం వంటి అంశాలను వివరించారు.పెద్దలను గౌరవించడం,గురువుల సూచనలు పాటించడం, కుటుంబంలో క్రమశిక్షణతో మెలగడం వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.వంశీతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అవకాశం కల్పించిన పాఠశాల ప్రిన్సిపాల్ రాజుకు బ్రహ్మకుమారీస్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యతో పాటు విద్యార్థుల్లో సంస్కారం,నైతిక విలువలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## మార్పు కోసమే ఈ చైతన్య యాత్రలు

**158 బహిరంగ సభలు దిగ్విజయంగా పూర్తి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



సిపిఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఆగస్టు 6 నుంచి వారం రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు చేపట్టిన జన చైతన్య యాత్రలు జిల్లా వ్యాప్తంగా అత్యంత విజయవంతమయ్యాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. గురువారం శేషగిరిభవన్‌లో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని 23 మండలాల పరిధిలో ఈ నెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఈ ప్రచార యాత్రలు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయని ఆయన పేర్కొన్నారు. ఈ యాత్రల్లో భాగంగా వివిధ గ్రామాలు, మండల కేంద్రాలలో మొత్తం 158 బహిరంగ సభలను నిర్వహించామని, 460 గ్రామాలు,బస్తీల మీదుగా పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగాయని వెల్లడించారు. వందమంది పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు యాత్ర బృందంగా పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. ఈ యాత్రల ద్వారా సుమారు మూడు లక్షల మంది ప్రజలను నేరుగా కలిసి యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశాలను, ప్రజా సమస్యలపై పార్టీ పోరాట పంథాను వివరించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. దేశంలో పెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, రాజ్యాంగ బద్ధ సంస్థల నిర్వీర్యం వంటి చర్యలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి, ప్రజల హక్కు సాధనకు నిరంతరం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. యాత్రల స్ఫూర్తితో సెప్టెంబర్ 1న ఢిల్లీ రాం లీలా మైదానంలో జరిగే జాతీయ స్థాయి ధర్నా, బహిరంగ సభకు తరలుతామని స్పష్టం చేశారు.

## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**పాల్వంచ,ఆగస్టు 13,ప్రభాత వార్త:** పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో కొంతకాలంగా నెలకొన్న విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను గుర్తించిన సర్పంచ్ అజ్మీరా రుక్కు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు రూరల్



విద్యుత్ శాఖ ఏఈడీ హుస్సేన్,ఏఈ రవి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అధికారుల సహకారంతో గురువారం పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీలో 25 కేవీ డీపీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రుక్కు,ఉప సర్పంచ్ మార్గం అంకయ్య, వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్యానందం కుటుంబానికి భారీగా ఆర్థిక చేయూత

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర విలేఖరి సిపిఎం సభ్యుడు మందా సత్యనారాయణ ఈనెల 3వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సత్యానందం కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం కావడంతోపాటు ముగ్గురు ఎనిమిది సంవత్సరాల లోపు వయసు కలిగిన చిన్నారులే కావటం విశేషం. సత్యానందం అంతిమయాత్ర రోజు ముగ్గురు పిల్లలను చూసిన ప్రతి ఒక్కరూ కన్నీరు పర్వతం అయ్యారు. దీంతో గోవిందాపూర్ ఎల్ గ్రామానికి చెందిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు సిఐటియు మాజీ నాయకుడు వల్లం కొండ సురేష్ బోనకల్ మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాస్ రావు, బోనకల్, మధిర, చింతకాని మండలాల జర్నలిస్టులు తీవ్రంగా స్పందించారు. "సత్యానందం కుటుంబానికి చేయూత" అనే గ్రూపును కేవలం రెండు రోజుల క్రితం వల్లం కొండ రాంబాబు ఏర్పాటు చేశాడు. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామ ప్రజలతోపాటు వివిధ ప్రాంతాలలో



స్థిరపడిన వారు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు స్పందించారు. ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహకారం అందజేశారు. వల్లంకొండ రాంబాబు కృషితో సుమారు రూ. 3.40 లక్షలు దాతల నుంచి ఆర్థిక సహకారం అందించారు. బోనకల్ జర్నలిస్టు మిత్రుల నుంచి సుమారు రూ. 80 వేల వరకు వచ్చాయి. అదేవిధంగా మధిర చింతకాని మండలాల నుంచి కూడా జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కూడా ఆర్థిక సహకారం అందజేశారు. ఈ విధంగా దాతల నుంచి సుమారు రూ. 4 లక్షల వరకు ఆర్థిక సహకారం అందింది. ప్రముఖ ఐలు రాష్ట్ర



నాయకులు ఏడు నూతల శ్రీనివాసరావు కుటుంబం రూ. 30 వేల రూపాయలను అందజేశారు. దాతల నుంచి వచ్చిన నగదు మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ చేసి సత్యానందం కుటుంబానికి అందజేయనున్నారు. విరాళాల ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని సత్యానందం సతీమణి సుమంత్ కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, కళ్యాణ వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, వల్లంకొండ రాంబాబు అందజేశారు. ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సత్యానందం కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

**మధిర ఆగస్టు 13 ప్రభాతవార్త**

ద్రీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం, పిఆర్సి అమలు చేయడం తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఎర్రుపాలెం మండల తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం యుఎస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అను మోలు కోటేశ్వరరావు ముత్తయ్య మాట్లాడుతూ.... పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలు చేయడం లేదని,



గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డి ఎ లు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం, ఆశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి కంచర్ల శ్రీనివాసరావు నుంద్రు వెంకటేశ్వరరావు భూషణ్ రాజ్ నీలం సైదారావు టి వెంకటకృష్ణ నరాల సాంబశివరెడ్డిసుధాకర్.. ఎన్ జ్యోతి ధనలక్ష్మి రత్నకుమారి నరసింహారావు ఉపేంద్ర సతీష్ రవికుమార్ సుబ్బరామరాజు బాలకృష్ణ నిరంజన్ పుల్లారావు జి శ్రీనివాస్ శంకర్ రామకృష్ణ మురళి రిటైర్ ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్ బండారుపల్లి రాజారావు మురళి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**కారేపల్లి ఆగస్టు 13 ప్రభాత వార్త**

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు సింగరేణి మండలంలో దశలవారీ పోరాట కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.నాలుగు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో ఆగస్టు 7న సింగరేణి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రెండో దశ పోరాట కార్యక్రమంలో భాగంగా యూఎస్పీసీ సింగరేణి మండల నాయకులు సింగరేణి మండల తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా యూఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు నూతన పీఆర్సీని అమలు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు



సంబంధించిన కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం లేదని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న 25 జీవోను సవరించాలని, పర్యవేక్షక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు.అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూఎస్పీసీ నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో పోరాట కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న హైదరాబాద్లో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ సింగరేణి మండల నాయకులు కేవీ కృష్ణారావు బానోత్ మంగీలాల్, గురుమూర్తి మల్లేశ్వరరావు, బన్సీలాల్, ఈరు నాయక్ భూక్య రాంకోటి మరియు టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు నాగలక్ష్మి,,నాగేశ్వరరావు కోశాధికారి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎం నాగేశ్వరావు, కార్యదర్శులు రామకృష్ణ, సంతులాల్, రామారావు, శివకోటి, బాలకృష్ణ, సీనియర్ కార్యకర్తలు లకుపతి, భాస్కరరావు, శ్రీలత, సునీత, అప్పారావు, శ్రీనివాసరావు, రాజారావు, చిన్నారాములు, సోమ్లా,శ్యామ్ ప్రసాద్, మురళీ, కిషన్ చిట్టిబాబు పాల్గొన్నారు.




# అన్న వితరణ నిత్యవసర వస్తువుల పంపిణీ



**మధిరఆగస్టు 13ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి జన్మదిన వేడుకలను గురువారం మధిర లో ఘనంగా నిర్వహించారు. ఆమె అనుచరుడు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంపు కార్యాలయం లో అనుచరులు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఫోన్ ద్వారా ఆమెకు ప్రతి ఒక్క కార్యకర్త శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని ఆదరణ సేవా సంస్థ లో వృద్ధులు అనాధలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆర్కే ఫౌండేషన్ లోని వృద్ధులు అనాధలకు అన్న వితరణ నిర్వహించారు. స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. జవాజి ఆనందరావు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వహించిన ఘనత రేణుక చౌదరి దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సముచిత గౌరవాన్ని కల్పిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకురాలు రేణుక చౌదరి అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాత్మకమైన ఆలోచనలతో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఆదేశాలతో ముందుకు సాగాలని భవిష్యత్తులో ప్రజాసేవలో భాగంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కర్లపూడి అప్పారావు, నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జిల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పాపం మాజీ సర్పంచులు నిధుల కోసం నిరీక్షణ

**కారేపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని మండలంలో సర్పంచులు అప్పులు తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారిపోవడం, పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా బిల్లుల చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో తమ జీవితాలు అప్పులపాలై రోడ్డున పడుతున్నాయని మాజీ సర్పంచ్లు మండి పడుతున్నారు.ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, నేటికి బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని గోడు వెల్లబోసుకుంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో ప్రస్తుతం పనిచేస్తున్న సర్పంచులు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లింపులో తీవ్ర అభ్యంతరాలు పెడుతున్నట్లు సమాచారం.. గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎట్టి రజిని రామారావు తన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో సుమారు ఆరు లక్షల పైగా ఇతరుల వద్ద నుంచి అప్పు తీసుకొచ్చి ప్రతి నెల వడ్డీ చెల్లిస్తున్నారు.2023 24 కు సంబంధించి బిల్లులు రావాల్సి ఉందని అన్నారు. వడ్డీలకిచ్చిన వ్యక్తులు ప్రతిరోజు తమ ఇళ్ల వద్దకు వచ్చి ఎప్పుడు బిల్లులు వస్తాయని ప్రశ్నిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామపంచాయతీ నూతన బిల్డింగుకు సుమారు 12 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం పూర్తయిన బిల్లులు రాకపోవడంతో పెట్టుబడి పెట్టిన సంబంధిత కాంట్రాక్టర్ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందిప్రస్తుతం మాజీ సర్పంచ్ కుటుంబం రోజువారి కూలి పనులకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న గ్రామ పంచాయతీ అయినా చిన్న మడంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆదినారాయణ 2023 24 సంవత్సరాలకు క్రిమిటోరియం ఆరు పనులకు ఆరు లక్షల రూపాయల ఎంబి రికార్డు ఉన్న పెండింగ్ బిల్లుల కోసం ప్రతిరోజు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. పేరుపల్లి పాఠశాలలో మన ఊరు మనబడి కింద సుమారు 13 లక్షల రూపాయల వ్యయంతో మరమ్మత్తు పనులు పూర్తి చేసిన ఇప్పటివరకు పైకం ఇవ్వలేదని మాజీ సర్పంచ్ అజ్మీర్ నాగేశ్వరరావు వాపోయారు. భాగ్యనగర్ తండామాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ కు ఆరు లక్షల రూపాయలు పెండింగ్ బిల్లు రావలసి ఉందని తెలిపారు. ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ కోరగా 2023 24లకు పెండింగ్ బిల్లులు చెల్లించామని గ్రావెల్ తోలకాలవి పెండింగ్ లో ఉన్నాయని రికార్డుల పరిశీలనంతరం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు**




**దుమ్ముగూడెం,ఆగస్టు 13 (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. ఐటిడిఏ భద్రాచలం సహకారంతో దబ్బనూతల గ్రామపంచాయతీ పరిధిలో కుట్టుమిషన్ టైలరింగ్ పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా గురువారం సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుమ్ముగూడెం మండలంలోని దబ్బనూతల గ్రామంలో ఐటీడీఏ భద్రాచలం వారి సహకారంతో గత 72 రోజులు నుండి 30 మంది మహిళలకు కుట్టుమిషన్ టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరిగిందని,మారుమూల గిరిజన ప్రాంతం దబ్బనూతల గ్రామ మహిళలు వచ్చి కుట్టుమిషన్ టైలరింగ్ శిక్షణ తరగతులు సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరగా ఐటిడిఏ పిఓ రాహుల్‌తో మాట్లాడి దబ్బనూతల గ్రామంలో టైలరింగ్ శిక్షణ తరగతుల సెంటర్‌ను ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను మహారాణులుగా చేయడం లక్ష్యంగా ప్రతి ఐటీడీఏ పరిధిలోని గిరిజన మహిళలకు టైలరింగ్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందనీ దీని ద్వారా మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ప్రస్తుతం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో 2 వేలు పైగా మహిళలు కుట్టు మిషన్ టైలరింగ్ కంప్యూటర్ కోర్సులు శిక్షణ తరగతులు పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ శిక్షణ తరగతులు అందరూ ఉపయోగించుకొని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ జె డి ఎం హరికృష్ణ, మేనేజర్ శ్రీను, కుట్టు మిషన్ టైలరింగ్ ట్రైనర్ తిరుపతమ్మ, స్థానిక సర్పంచ్ తామ బాల రాజు, మాజీ జడ్పీటీసీ అన్నె సత్యాలు, కాంట్రాక్టర్ హలీమ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముర్రం వీర భద్రం, సర్పంచులు పొడియం సుబ్బారావు, కల్లూరి ఆది నారాయణ, కుర్సం రవి, ధనలక్ష్మి, కట్టం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, జెట్టి రామకృష్ణ, కొండపల్లి నరేంద్ర,రాయపూడి అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బౌద్ధక్షేత్రం, భక్తరామదాసు ధ్యాన మందిరంలను సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్



**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

నేలకొండపల్లి లోని బౌద్ధ క్షేత్రమును, భక్త రామదాసు ధ్యాన మందిరమును గురువారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఫారస్ కుమార్ సందర్శించారు. బౌద్ధక్షేత్రం క్షేత్రం యొక్క విశిష్టత ను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరంను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం, సింగారెడ్డి పాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఫారస్ కుమార్ సందర్శించారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను ఆయన పరిశీలిస్తూ ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పలు ప్రశ్నలను వేసి సమాధానాలు తెలుసుకున్నారు. గురుకులం అంతా కలియతిరిగారు. విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యల గురించి ఆరా తీశారు. అంతకుముందు గురుకుల బాలికల పాఠశాలలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు, ఆధ్యాపకులతో ప్రత్యేకంగా మాట్లాడారు వారికి విద్యాభివృద్ధి కి తీసుకోవాల్సిన పలు సూచనలు చేశారు. ఆ తర్వాత తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. వారి ప్రగతి, పాఠ్యాంశాల పై అడిగి తెలుసుకున్నారు.

## కల్లూరు మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశం



16 ఎజెండా అంశాలకు కౌన్సిలర్ల ఆమోదం

**కల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీలో గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కోటేశ్వరి, మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణారెడ్డి తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, పారిశుద్ధం, పట్టణ అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 16 ఎజెండా అంశాలను కౌన్సిల్ ముందుంచారు. ప్రతి అంశంపై కౌన్సిలర్లతో చర్చించి, వారి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం 16 అంశాలకు కౌన్సిలర్ల ఆమోదం పొందడం జరిగింది. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేందుకు కౌన్సిల్ నిర్ణయాలు దోహదపడతాయని చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు కౌన్సిల్ సమష్టిగా పనిచేస్తుందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు లక్కినేని రఘు, జిల్లెల్ల స్వాతి, బీరెల్లి మాధవరావు, దాసరి సుధారాణి, భుక్య రాంబాయ్, బానోత్ మారోని, కళ్యాణపు నవ్య, పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మి, మహమ్మద్ ఇస్మాయిల్, దార్ల చిన్నలక్ష్మి, యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబ, కనపర్తి శ్యామల, పెదకంటి కృష్ణయ్య, ఖమ్మంపాటి రాధ, గుండ్ల పుల్లారావు, మున్సిపల్ అధికారులు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, ఏఈసురేష్,టిపిబివో మల్లేష్ పాల్గొన్నారు.

# కిష్టారం ఓపెన్‌కాస్ట్ గనిలో నూతన లోడర్ ఏర్పాటు

**లోడర్ను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు**






**సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు లో బొగ్గు ఉత్పత్తి, రవాణా, సామర్థ్యాన్ని మరింత పెంచే లక్ష్యంగా రూ 6 కోట్ల రూపాయల పైగా విలువైన 6.4 క్యూబిక్ మీటర్ల బకెట్ సామర్థం గల లోడర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నసింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె వెంకటేశ్వర్లు గురువారం రిబ్బన్ కట్ చేసి లోడర్‌ను లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు కిష్టారం ఓసీపీ ద్వారా సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ఈ నూతన లోడర్ వినియోగం ఎంతగానోదోహదపడుతుందని తెలిపారు. గనిలో రోజువారీ కార్యకలాపాలు మరింత వేగవంతం అయి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందడంతో పాటు, కార్మికులకు రక్షణతో కూడిన పని వాతావరణం కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచరి, ఏరియా ఇంజనీర్ సోమశేఖర్, ఎస్ఓ టు జియం బొల్లామ్ శ్రీనివాస్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ వేంకటేశ్వర రావు, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాస రావు, కిష్టారం ఓసి గని మేనేజర్ బుడగం రామకృష్ణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ సముద్రాల సుధాకర్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ భరణి, ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ షణముక చారి, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు కార్మికులు పాల్గొనడం జరిగింది.



# రామయ్య నిత్య కళ్యాణం



**భద్రాచలం కల్చరల్,ఆగస్టు 13 (ప్రభాతవార్త):** దక్షిణయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారాముల నిత్య కళ్యాణం ఈరోజు వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ సీతమ్మకు రామయ్యకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు దంపతులు పాల్గొని ఆద్యంతరహితం వీక్షించి ఆనంద భరితులయ్యారు. నిత్య కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు మరియు భక్తులకు కళ్యాణ లడ్డూలు, ప్రసాదాలు వితరణ గావించారు.

## సత్తుపల్లి ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

**సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

సింగరేణి సత్తుపల్లి ఏరియా పరిధిలోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులనుసింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ !! ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం సత్తుపల్లి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. మొదటగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎస్. వెంకటచారి సమక్షంలో సత్తుపల్లి ఏరియాలోని అన్ని గనుల విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బొగ్గు నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతపైసమీక్షిస్తూఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే ప్రధాన అజెండాగా పనిచేయాలని, ఉత్పత్తి మార్గంలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. అనంతరం కిష్టారం ఓపెన్‌కాస్ట్ జెవిఆర్ ఓపెన్ కాస్ట్‌లలో రూ. 6 కోట్లకు పైగా విలువైన 6.4 క్యూబిక్ మీటర్ల బకెట్ సామర్థం గల కొత్త కోమట్సు లోడర్లను ప్రారంభించడంతో పాటు జెవిఆర్ ఓపెన్‌కాస్ట్ గని వీక్షణ కేంద్రాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి, కిష్టారం ఓసి, ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్ , సునీల్ వర్మ సత్తుపల్లి ఏరియా అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, యూనియన్ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అమరుడైన నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి

**వన్యప్రాణుల వేటగాళ్ల ఉచ్చులో విద్యుత్‌షాక్‌తో మృతి..**

**అటవీ ఉద్యోగ సంఘాల డిమాండ్**

**కొత్తగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త**

అడవులను, ప్రభుత్వ అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్బిఒ) నవీన్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని అటవీశాఖ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని నవీన్ మృతి చెందడం అత్యంత విషాదకరమని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం కనీస బాధ్యత అని సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

**కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వ అండ అవసరం**

నవీన్ మృతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కు ను కోల్పోయిందని, ముఖ్యంగా కుటుంబ సభ్యుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల్లో విధి నిర్వహణలో ప్రాణా లు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభు త్వం ప్రకటించిన ఆర్థిక సహాయాలు, ఉద్యోగ అవకాశాల తరహాలోనే అటవీశాఖ ఉద్యోగి కుటుంబానికీ సముచిత న్యాయం చేయాలని కోరుతున్నాయి. ఇది కేవలం ఒక కుటుంబానికి పరిహారం అందించే అంశం కాదని, ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న వేలాది మంది అటవీ ఉద్యోగుల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించే నిర్ణయమని సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

**గతంలో శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండ**

2022లో వన్యప్రాణుల వేటగాళ్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ ఉద్యోగి చుమల శ్రీనివాస్ చందుగొండ కుటుంబాన్ని కూడా అటవీ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఆదుకున్న విషయాన్ని సంఘాలు గుర్తుచేస్తున్నా యి. కుటుంబ సభ్యుడికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా, ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇంటి స్థలం వంటి ప్రయోజనాలతో పాటు శ్రీనివాస్ పదవీ విరమణ వయస్సు వరకు కుటుంబానికి జీతం అందేలా ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నాయి. అదే మానవతా దృక్పథంతో ప్రస్తుతం వన్యప్రాణుల అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చుకు బలైన నవీన్ కుటుంబానికీ ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరుతున్నాయి.

**ప్రభుత్వం తక్షణం ప్రకటించాల్సిన డిమాండ్లు**

నవీన్ కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆయన భార్యకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కల్పించాలని సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, నవీన్ పదవీ విరమణ చేసే వయస్సు వరకు కుటుంబానికి ఆయనకు లభించాల్సిన జీతం అందేలా ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలని కోరుతున్నాయి.

**ఆయుధాలు లేకుండానే అడవిలో విధులు**

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా పనిచేసే సిబ్బంది అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తారని సంఘాల నాయకులు తెలిపారు. అనేక సందర్భాల్లో సరైన రక్షణ పరికరాలు, ఆయుధాలు లేకుండానే ఒంటరిగా అటవీ ప్రాంతాల్లో తిరుగుతూ అక్రమ వేటగాళ్లు, అడవి నేరస్తులు, వన్యప్రాణుల ముప్పును ఎదుర్కొంటూ అటవీ సంపదను కాపాడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆయన కుటుంబం రోడ్డున పడకుండా ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నవీన్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, దీర్ఘకాలికంగా కుటుంబ భద్రతకు అవసరమైన అన్ని ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**జిల్లా మంత్రులు చొరవ చూపాలి**

నవీన్ కుటుంబ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణమే ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక జీఓ విడుదల చేయించేందుకు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపా లని అటవీ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి."నవీన్ కుటుంబానికి న్యాయం చేయడం అంటే కేవలం ఒక కుటుంబాన్ని ఆదుకోవడం కాదు.. అడవులను కాపాడుతూ ప్రాణాలు కోల్పోతున్న ప్రతి అటవీ ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇవ్వడం" అని సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. అమరవీరుడు నవీన్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేసి, ఆ కుటుంబ భవిష్యత్తుకు భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కరెంటు ఉచ్చుల ప్రాంతంలో డీఎఫ్ఓ పరిశీలన

**-బీట్ ఆఫీసర్ నవీన్ మృతి ఘటనపై విచారణకు ఆదేశాలు**

**-అక్రమ విద్యుత్ లైన్లపై విద్యుత్ శాఖ అధికారులకు నోటీసులు**

**-అటవీ సిబ్బంది రక్షణకు అన్ని చర్యలు**

**-డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్**



**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని చెరువు సింగారం వెస్ట్ బీట్ పరిధిలో కరెంటు ఉచ్చులో చిక్కుకుని బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ మృతి చెందిన ఘటనపై అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) సిద్ధార్థ విక్రం సింగ్ గురువారం స్వయంగా పరిశీలించారు.అడవి జంతువుల వేట కోసం అక్రమంగా విద్యుత్ కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేసినట్లు భావిస్తున్న ప్రాంతాన్ని డీఎఫ్ఓ పరిశీలించి, ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక అటవీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేసిన ప్రాంతం చుట్టుపక్కల ఉన్న రైతులు, సంబంధిత వ్యక్తుల వివరాలను సేకరించి వారికి కూడా నోటీసులు జారీ చేస్తామని డీఎఫ్ఓ వెల్లడించారు. వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, తనిఖీలు పెంచుతామని చెప్పారు.

**-కిందిస్థాయి సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం:**

అటవీ ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి అధికారులు, సిబ్బంది రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన భద్రతా చర్యలు కల్పించడంతో పాటు, విద్యుత్ ఉచ్చులు వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ మృతి ఘటనతో అటవీ ప్రాంతాల్లో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ఉచ్చుల ప్రమాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు అటవీ, విద్యుత్, పోలీస్ శాఖలు సమన్వయంతో మరింత కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# ఏడాది నిండని కార్పొరేషన్‌ను చిదిమేయకండి

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త**

కొత్తగూడెం కార్పొరేషన్‌ను అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు అర్హత సాధించేలా కృషి చేశామని, అభివృద్ధి పనుల డీపీఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు సమకూరనున్నాయని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం కోరామని, కేంద్రం, రాష్ట్రం, బ్యాంకుల భాగస్వామ్యంతో నిధులు సమకూరుతాయని వివరించారు. రూ.600 కోట్ల పనులకు 1.6 శాతం డీపీఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడం అవగాహనలేమికి నిదర్శనమని కూనంనేని అన్నారు. రాష్ట్రంలోని ఇతర నగరాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానంలో డీపీఆర్ టెండర్లు జరిగాయని పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఇంకా ఏడాది కూడా పూర్తి చేసుకోలేదని, అభివృద్ధి ప్రారంభ దశలోనే ప్రజల్లో అనుమానాలు సృష్టించేలా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేసేందుకు ఆఫ్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. తక్కువ శాతానికి డీపీఆర్ పనులు చేపట్టగల సామర్థం ఉన్నవారు టెండర్లలో పాల్గొనవచ్చన్నారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారులు ఎవరైనా అక్రమాలకు పాల్పడినా, పేదలను మోసం చేసినా క్రిమినల్ కేసులు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. కొత్తగూడెం పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:



మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి నేతృత్వంలో మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సంతోష్ నగర్‌లో గల శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సత్యసాయి ప్రత్యేక అవసరాల పాఠశాల విద్యార్థులకు, ఉడతనేని నగర్‌లోని అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. గోపి మాట్లాడుతూ... రేణుకమ్మ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. సేవా స్ఫూర్తితోనే ఈ వేడుకలు నిర్వహించినట్లు మహిళా మండలి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఉపాధ్యక్షురాలు బొద్దు సౌజన్య, ట్రెజరర్ షబానా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, వెంకటాచారి, యువజన నాయకులు గురిజాల సందీప్, సాయి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు ప్రతీకగా అశ్వాపురం ప్రెస్ క్లబ్.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 13;



అశ్వాపురం జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అశ్వాపురం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ (రి.నెం. 257/2025)సర్టిఫికెట్‌ను తహశీల్దార్ సూర్యప్రకాష్ గురువారం ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తహశీల్దార్ సూర్యప్రకాష్ ను శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను ప్రారంభించారు. తహశీల్దార్ మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఒక సంఘంగా ఏర్పడి, చట్ట బద్ధంగా ప్రెస్ క్లబ్‌ను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమానికి ప్రెస్ క్లబ్ ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలమ రాజేందర్ మాట్లాడుతూ అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం,ఐక్యతతో పాటు మండలం లోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో అశ్వాపురం ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రెస్ క్లబ్‌ను నిర్వహిస్తూ జర్నలిస్టులందరికీ అందుబాటులో ఉండేలా కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, రెవెన్యూ సిబ్బంది, ప్రెస్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## మణుగూరులో రక్తదాన శిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

మాజీ కేంద్ర మంత్రి,, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి జన్మదినం సందర్భంగా గురువారం మణుగూరులోని ఆమె క్యాంపు కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి అధ్యక్షతన, గురజాల సందీప్, గురజాల సాయి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర వేళల్లో ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా యువత పేర్కొన్నారు. అనంతరం రక్తదాతలకు రెడ్ క్రాస్ ప్రతినిధులు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, యువజన నాయకులు సందీప్, సాయి, రాము, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల విద్య, వసతులపై ప్రత్యేక దృష్టి
## పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు . ఆయన గురువారం గురువారం మణుగూరు మండలం కట్టు మల్లారం పంచాయతీ పరిధిలోని గన్నెబోయినగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా విద్యాబోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, నియోజకవర్గంలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠాపన కు అనుమతి ఇవ్వాలి.



అశ్వాపురం,ప్రభాతవార్ ఆగస్టు 13:

అశ్వాపురం మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం అత్యంత విచారకరమని,ఇది దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన ప్రదేశంలోనే విగ్రహాన్ని తిరిగి పునఃస్థాపించడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్,అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డి.వేణుగోపాల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని అక్రమంగా తొలగించి నేటికి పది వారాలు గడుస్తున్నా అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం శోచనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహం దళిత, బహుజనుల ఆత్మగౌరవానికి,సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. విగ్రహ తొలగింపును నిరసిస్తూ గతంలో శాంతియుతంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టామని ప్రజల మనోభావాలను, సెంటిమెంట్‌ను గౌరవించి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.విగ్రహ పునఃస్థాపనకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ నిబంధనలను, అనుమతులను పాటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.అధికారులు ఇకనైనా ఆలస్యం చేయకుండా సానుకూల నిర్ణయం తీసుకుని,సమస్య త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అదనపు కలెక్టర్ ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి చట్టపరంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వర రావు,బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాలవ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై పాయం సమీక్ష





మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

సొంతింటి కల నెరవేర్చేందుకు అధికారులు పారదర్శకంగా, చురుగ్గా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, నూతన కేటాయింపులపై హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. మొదటి విడత మంజూరైన 4,500 ఇళ్లు, ఎస్టీ కోటా కింద అద నంగా వచ్చిన 1,000 ఇళ్ల నిర్మాణ దశల (బేస్‌మెంట్, రూఫ్ లెవల్) వారీగా నివేదికలు అందించాలని ఆదేశించారు. రెండో విడత ఇళ్ల కేటాయింపులు, గుడిసెల సర్వే, స్థల సమస్యలుహౌసింగ్ ఎదుర్కొంటున్న లబ్ధిదారుల వివరాలు సమర్పించాలని కోరారు. ఆర్థిక సాయం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని, వారానికోసారి పురోగతి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

బూర్గంపాడు మండలంలో అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల ఉచ్చులో పడి మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ నాయకులు కోరారు. గురువారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, వైల్డ్ లైఫ్ బోర్డ్ మెంబర్ పాయం వెంకటేశ్వర్లును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందించాలని, విధుల్లో ఉన్న అటవీ సిబ్బందికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ విద్యుత్ ఉచ్చులు వేసే వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు టి. శోభన్, పి. ఎర్రయ్య, జి. బాబురావు, బి. వెంకన్న, నరేష్, హతిరామ్, శరన్, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు ల ఆఖరి బిల్లులు చెల్లించాలి

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 13:

మండలం లోని ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని పూర్తయి ఫైనల్ బిల్లు కోసం ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్షణమే ఫైనల్ బిల్లు విడుదల చేయాలని సిపిఎ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుని గృహ ప్రవేశాలు కూడా చేశారని, ప్రభుత్వం అందించే ఫైనల్ బిల్లులకు ఇల్లులు పూర్తయిన ఫోటోలు కూడా అధికారులు అప్లోడ్ చేశారని,కానీ ఇంతవరకు ఆఖరి బిల్లులు వారి కి అందలేదని, తక్షణమే లబ్ధిదారులందరికీ ఆఖరి బిల్లులు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులు,ఇల్లు వస్తాయని ఎదురు చూస్తున్న పేద ప్రజలకు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలన్నారు.ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలకు ప్రతి నెల 2500,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, వితంతు వృద్ధులకు 4000 రూపాయలు,వికలాంగులకు 6000లను ఇస్తామని హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటికి అతీ గతీ లేదన్నారు.ప్రజలకు ఇస్తానన్న హామీలన్నింటినీ నెరవేర్చాలని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఐటీడీఏ క్విజ్‌లో రోంపేడు విద్యార్థినుల జయభేరి!

### ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం..

ఇల్లందు, ఆగస్టు 13, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో నిర్వహించిన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ స్థాయి క్విజ్ పోటీల్లో ఇల్లందు డివిజన్ రోంపేడు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. పోటీల్లో ప్రథమ




స్థానాన్ని కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు. భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో నిర్వహించిన ఈ పోటీలకు భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధ్యక్షత



వహించారు. ఉపసంచాలకురాలు చందన సర్పే, ఖమ్మం జిల్లా ఉపసంచాలకుడు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి రమేష్‌తో పాటు అన్ని విభాగాల సహాయ గిరిజన సంక్షేమ అధికారుల ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు విభాగాల నుంచి మొత్తం 12 బృందాలు పోటీల్లో పాల్గొనగా, ఇల్లందు డివిజన్ నుంచి రోంపేడు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన జి. వర్షిత, ఎం. అలకనంద, జి. అభినయశ్రీ, బి. సరిత, టి. భావనలతో కూడిన బృందం అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రతి పోటీలోనూ ప్రతిభకు పట్టంమండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించిన వివిధ పోటీల్లో రోంపేడు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ విజయాలు సాధిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మ తెలిపారు. క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులను ఆమె అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన



ఉపాధ్యాయులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శక ఉపాధ్యాయులు రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ మంజూరు చేయాలి

గుండాల ఆగస్టు 13 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల ఆసరా పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించడం పట్ల ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ప్రభాతవార్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల హామీలల్లో ఆసరా పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇస్తుందని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు వేల రూపాయలకు బదులు నాలుగు వేలు ఇస్తామని ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయారని వెంటనే ఆసరా పింఛన్ వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు అరు రూపాయలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆసరా పింఛన్లు రెండు లక్షల 50 వేలు ఇస్తామని డెడ్ లైన్ పెట్టి చేటలో నూకలు పోసి పిచ్చుకలకు పంచాయతీ పెట్టే విధంగా కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ ఇవ్వాలని కోరారు.

## రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలుపుతున్న గుర్రం

తల్లాడ ఆగస్టు 13 ప్రభాతవార్త



కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరిని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాస్ రావు గురువారం ఢిల్లీలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఆమె శక్తి మేర కృషి చేశారని భవిష్యత్తులో కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు . పినపాక పంచాయతీ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గుర్తు చేయగా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని వెల్లడించినట్లు గుర్రం తెలిపారు

## మల్లారంలో నీటి కుంటలకు శంకుస్థాపన



తల్లాడ ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో భూగర్భ జలాలు పెంపు కోసం నీటి కుంటల నిర్మాణానికి సర్పంచ్ కటి కిరణ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ భవిష్యత్తులో సాగునీటికి ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ చర్యలుగా నీటి కుంటల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఏపీఓ కోటయ్య పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా సిపిఎం మండల కార్యదర్శి అయినా రామలింగేశ్వరరావు ఫీల్డ్ అసిస్టెంట్ పైల పుల్లయ్య భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## మణుగూరులో నో పార్కింగ్ బోర్డుల ఏర్పాటు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:




మణుగూరు ప్రాంతంలో ఇసుక, బొగ్గు లారీల వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించేందుకు మణుగూరు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డుపై నిలుపుతుండటంతో మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి ఆదేశాల మేరకు సీఐ పాటి నాగబాబు, ఎస్సై నగేష్ తమ సిబ్బందితో కలిసి గురువారం పలు కీలక ప్రాంతాల్లో నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశారు. సీఎస్పీ కాటా, దుర్గామాత టెంపుల్, రామానుజవరం ప్రధాన రహదారి, రాజుపేట క్రాస్ రోడ్ల వద్ద ఈ బోర్డులను అమర్చారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై వాహనాలు నిలిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

## మల్లారంలో నీటి కుంటలకు శంకుస్థాపన



తల్లాడ ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో భూగర్భ జలాలు పెంపు కోసం నీటి కుంటల నిర్మాణానికి సర్పంచ్ కటి కిరణ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ భవిష్యత్తులో సాగునీటికి ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ చర్యలుగా నీటి కుంటల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఏపీఓ కోటయ్య పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా సిపిఎం మండల కార్యదర్శి అయినా రామలింగేశ్వరరావు ఫీల్డ్ అసిస్టెంట్ పైల పుల్లయ్య భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

ఇల్లందు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త





:ఖమ్మం జిల్లా ఆడపడుచు, పార్లమెంట్‌లో ఫైర్‌బ్రాండ్‌గా పేరొందిన మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోచికొండ శ్రీదేవి మాట్లాడుతూ.. రేణుకా చౌదరి కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా ఇల్లందు ప్రాంత అభివృద్ధికి కూడా ఆమె తన వంతు సహకారం అందించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, మహిళల హక్కులు, ప్రజా సంక్షేమం కోసం గళమెత్తే నాయకురాలిగా రేణుకా చౌదరి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రేణుకా చౌదరి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ఆమెతో పాటు కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో చోటి బీ, అనిత, నర్సమ్మ, విజయలక్ష్మి, యాకమ్మతో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళా సోదరీమణులు పాల్గొని రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్ఫూర్తితో ఇల్లందులో భారీ తిరంగా ర్యాలీ



ఇల్లందు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త

:జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇల్లందు పట్టణంలో గురువారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. గోవింద్ సెంటర్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు రెండు వేల మంది పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు. భారీ జాతీయ జెండాలతో పట్టణ ప్రధాన రహదారులు సందడిగా మారాయి. జాతీయ సమైక్యత, దేశభక్తి, ప్రజల్లో జాతీయ భావనను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, కార్యదర్శి మురళీకృష్ణ, కార్యాలయ కార్యదర్శి కుమార్, సీనియర్ నాయకులు మాధవ్, మహేష్, పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర, సునీత, రజత్, శివం, సంతోష్, అజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా మాజీ ఎమ్మెల్యే తాటి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కూతడి లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరగడంతో, ఆయన నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. గురువారం తాటి మండలంలో పర్యటించగా లక్ష్మణరావు సతీమణి తమ కుటుంబం గత 20 సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తాటి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన తాటి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. "విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చును నేనే భరిస్తాను. రేపటిలోగా ఆ ఇంటికి కరెంట్ సౌకర్యం కల్పించాలి" అని అధికారులకు సూచించారు. అలాగే గ్రామస్తులు కూర్చోవడానికి రెండు బల్లలు ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే స్పందించి బల్లలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మామిళ్లవారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న కొడారి మహేశ్వరరావును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు కాసాని పద్మ చంద్రమోహన్, భూక్య ప్రసాద్, పొట్ట రాజులు, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ పాల్గొన్నారు.



# పశువైద్యశాలలో జీవాలకు సరిపడా మందులు ఇవ్వాలి

**దమ్మపేట రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :**




పశు వైద్యశాలలో గొర్రెలు, మేకలకు సరిపడా మందులు పంపిణీ చేయాలని గొర్రెలు మేకల సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 20వ తేదీన సుజాతనగర్ లో జరిగే జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి గొర్రెల సహకార సంఘానికి గొర్రెల మేతకు 20 ఎకరాల భూమిని కేటాయించాలని, మేకలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, కాపర్లలో చదువుకున్న నిరుద్యోగ యువతకు గొర్రెల ఫామ్ రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, తెల్ల మేకల వెంకటేశ్వర్లు, కంపసాటి వెంకన్న, మాదాల మహేష్, పది మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ గర్ తిరంగా యాత్ర

**దమ్మపేట రూరల్ ఆగస్ట్ 13 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఖ్ హర్ ఘర్ తిరంగాఖ్ యాత్రను ఘనంగా నిర్వహించారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం మువ్వన్నెల జెండాను గౌరవించుకుంటూ దమ్మపేట మండల కేంద్రంలో జాతీయ జెండాలు చేత పట్టుకొని గ్రామంలో ప్రతి వీధి తిరుగుతూ భారత్ మాతాకీ జై అంటూ జాతీయ ఐక్యతను దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టి పుల్లా దుర్గా శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉడతనేని విశ్వేశ్వరరావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నాగుల చందు, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగరాజు, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు కొరస వీరభద్రం, మండల కార్యదర్శి సూరే మల్లికార్జున్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సొరకాయల సీతారాములు, లక్కాకుల ప్రశాంత్, గంగిశెట్టి ప్రసాద్, దొడ్డ సతీష్, వీరభద్రం పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**యు ఎస్పిసి**

**దమ్మపేట రూరల్ ఆగస్టు 13 ప్రభాత వార్త :**




దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యా రంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే నాలుగు దశలుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది. యూ ఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీన పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. రెండో దశ పోరాట కార్యక్రమంలో తాహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించామన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఆరు డి ఏ లు, ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డిఎస్సీ ఉద్యోగులకు పాత పెన్షన్, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. 25 జీవో అమలు చేయాలని పర్యవేక్షక పోస్టులు భర్తీ చేయాలని ,కేజీబీవీ మోడల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిశించాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదన్నారు. ఐటిడిఏ ఉపాధ్యాయుల సమస్యలు, పిఈటి పోస్టులు, ప్రమోషన్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ కుమార్,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె. హనుమంతరావు, దమ్మపేట మండల టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టి. మల్లేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు ఆర్. ప్రసాద్, వినోద్, నాగేశ్వరరావు, కొండలరావు, సత్యనారాయణ, ఏటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ జర్నలిస్టులకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 13 ప్రభాతవార్త:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ జర్నలిస్టులకు ప్రత్యేక జీఓ ద్వారా ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్ లోకల్ నాగేశ్వరరావులు కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు కమిటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులను ఇందిరమ్మ 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే గృహ పథకాల్లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ జర్నలిస్టులకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా, క్యాష్‌లెస్ చికిత్స అందించాలని కోరారు. 60 ఏళ్ల దాటిన సీనియర్ జర్నలిస్టులకు రూ.10 వేల పెన్షన్, విధి నిర్వహణలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవనాలు నిర్మించడంతో పాటు చిన్న పత్రికలు, వెబ్‌పోర్టల్స్‌కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని కోరారు.






# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



త్వరితగతిన పరిష్కారమయ్యే ప్రజా సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోజువారీగా నిర్వహించే 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఎమ్మెల్యే జారె స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని వారికి తగిన భరోసా ఇచ్చారు. వినతుల పరిశీలన అనంతరం, వెంటనే పరిష్కారమయ్యే అవకాశమున్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఫోన్ ద్వారా త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

# వ్యవసాయ కళాశాలలో హర్ గర్ తిరంగ కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**




స్థానిక వ్యవసాయ కళాశాలలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఎనఎసఎస్ వాలంటీర్లు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వ్యవసాయ బోధన బోధనేతర సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ పరిశుభ్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. బాలుర, బాలికల వసతి గృహాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కళాశాల అసోసియేట్ డీన్, సిబ్బంది హాజరై, ఎనఎసఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేను సైతం చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో గురువారం నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే మన బడి అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈక్రమంలో పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యా ప్రమాణాలు, తరగతి గదుల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అవసరైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, వంటశాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత నిషితంగా పరిశీలించారు. అనంతర పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సమీక్ష జరిపారు. దమ్మపేట ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి ఆరా తీశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.






# సత్తుపల్లిలో ఎంపీ రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

సత్తుపల్లి క్యాంప్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన కమల్ పాషా,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత,



జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డిసుబ్బారెడ్డి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మలిరెడ్డి మురళి రెడ్డి, కౌన్సిలర్స్ విరువాడ అపర్ణ నాగభూషణం దూదిపాల రాంబాబు, పలువురు కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట

**సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన ములకలపాటి రవీంద్రబాబు కుమారుడు ఎం, పార్థసారథి అమెరికాలో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కిష్టారంగ్రామంలోని రవీంద్రబాబు స్వగృహానికి గురువారం వెళ్లి కుమారుడు చనిపోయిన విషయం గురించి తెలుసుకొని అకాల మరణం పట్ల చింతిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సర్పంచ్ నరకుల్ల రాజేశ్వరి అప్పారావు, నరకుళ్ల రవి, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి మండలం కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు మలిరెడ్డి మురళి రెడ్డి, మహమ్మద్ కమల్ పాషా, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.. రాధాకృష్ణ దశదిన కర్మలో పాల్గొన్న డాక్టర్... సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామానికి చెందిన గోన రాధాకృష్ణ ఇటీవల మృతిచెందగా గురువారం సత్తుపల్లి పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో దశదినకర్మలు కుటుంబ సభ్యులు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తోపాటు మండల పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్ లు హాజరై రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గోపాల్ రావు, కీసరరాంబాబు ,మహమ్మద్ కమల్ పాషా, ఎంపీపీ కే వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన

### కల్లూరు మండల పొంగులేటి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 15 వార్డ్ కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్

**కల్లూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త**



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా యాస శ్రీకాంత్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి మాటలు మాట్లాడేటప్పుడు ఒక వ్యక్తిపై నిజాలు తెలుసుకొని మాట్లాడాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు తగిన రాజకీయ సమాధానం ఇస్తారు అని హెచ్చరించారు.కౌశిక్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుగా దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన అప్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వయస్సులో పెద్దవారిని గౌరవించే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ఆయనను కించపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక పేరు మాత్రమే కాదు.. ప్రజలకు కష్టకాలంలో అండగా నిలిచే ఒక బ్రాండ్. ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం చేయాలనే గొప్ప మనసున్న నాయకుడు" అని యాసా శ్రీకాంత్ పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, యువజన కాంగ్రెస్ తరఫున తాము ఎక్కడికి రావాలో, ఎప్పుడు రావాలో కౌశిక్ రెడ్డి సమయం, తేదీ ప్రకటించాలని సవాల్ విసిరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తున్నారో రాబోయే రోజుల్లో ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తాయని అన్నారు.మరోసారి మంత్రులు లేదా కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజకీయంగా దీటైన సమాధానం ఇస్తాం. ప్రజలే అంతిమ నిర్ణేతలు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా అధికారంలోకి వస్తుంది" అని యాసా శ్రీకాంత్ అన్నారు.

# సాగులో ఉన్న గిరిజనేతర పేదలకు హక్కుపత్రాలు ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**పెనుబల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త**

గిరిజనేతర పేదలకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పెనుబల్లిలో ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు, నాలుగు, తరాలుగా ఏజెన్సీలోపోడు సాగు చేసుకుని జీవితాలు గడుపుతున్న గిరిజనేతర పేదలకు పట్టాలు ఇవ్వకుండా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని వారు విమర్శించారు. నేడు వ్యవసాయమే ఆధారంగా ఐదు ఎకరాల లోపు పేదలు తమ కుటుంబాల పోషణ కోసం పోడు భూమి మీదనే ఆధారపడ్డారని వారికి హక్కు కల్పించాలన్నారు. హక్కు పత్రాలు లేకుంటే ప్రభుత్వం నుంచి రావలసిన బ్యాంకు రుణాలు, ఎరువులు గాని, ప్రభుత్వ రాయితీలు వర్తించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ విఠల్ మాట్లాడుతూ పోడు నే నమ్ముకుని పంటలు పండించి అందరికీ ఆహారం అందిస్తున్న పేదలకు రక్షణ కల్పించి, పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో కి అందజేశారు. ఎమ్మార్వో కూడా చట్ట ప్రకారం పరిష్కారం కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం , ఆర్ మంగమ్మ, గుడిమెట్ల బాబు, చిట్టి మొదల కృష్ణయ్య, ప్రతాప్, వడ్డెగా బజార్, చిలకా రమణ, గొల్లమందల సరసమ్మ, జొన్నలగడ్డ రమణయ్య, కుంజ రాములు పాల్గొన్నారు.



# శ్రావణ మాసం షురూ..!

**కల్లూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త**

శ్రావణమాసం షురూ అయ్యింది. మహిళలు ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసి,గుమ్మాలకు పసుపు, కుంకుమ,తోరణాలు కట్టారు. పూజా మందిరాన్ని అలంకరించి గణపతి,శివుడు,లక్ష్మీ దేవిని పూజించాలని,శివాలయంలో రుద్రాభిషేకం లేదా జలాభిషేకం చేశారు. నిత్యం ఉదయం,సాయంత్రం తులసి కోట వద్ద,దేవుడి గదిలో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో ప్రశాంతత ఉంటుందని పండితులు వివరిస్తున్నారు. మాంసాహారానికి దూరంగా ఉండి తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

# రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష

**పెనుబల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త**



పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ అధ్యక్షతన రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు పురోగతి, భూభారతి – రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ప్రజా ఫిర్యాదులు మరియు వాటిపై తీసుకున్న చర్యల నివేదికలు, మీ సేవా ద్వారా జారీ చేయాల్సిన ధ్రువపత్రాల పరిష్కారం తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో సమగ్రంగా సమీక్షి ంచారు. ప్రతి అంశంలో పెండింగ్‌ను తగ్గించి, నిర్ణీత గడువులో దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకుని ఏటీఆర్ లను సమర్పించాలని సూచించారు. అలాగే భూభారతి– రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా, రిజిస్ట్రేషన్ మరియు మీ సేవా దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ లేకుండా నిరంతరం పర్యవేక్షి ంచాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# పెనుబల్లి గ్రామపంచాయతీ మోటార్ల వైర్లను కత్తిరించిన దుండగులు

**పెనుబల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త**



పెనుబల్లి రాతోని చెరువు వద్ద గ్రామానికి మంచినీటి సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన రూ. 15,000 విలువ చేసే సుమారు 80 మీటర్ల వైర్లను గుర్తుతెలియని దుండగులు కత్తిరించి దొంగలించారు.గతంలో కూడా ఇదే మోటార్ల వైర్లు దొంగతనానికి గురయ్యాయి. దీంతో గ్రామపంచాయతీ సుమారు రూ.15,000 ఖర్చు చేసి కొత్త వైర్లను కొనుగోలు చేసి అమర్చింది. అయినప్పటికీ మళ్లీ వైర్ల దొంగతనం జరగడం ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి మంచినీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అధికారులు వెంటనే స్పందించి, వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సకల శుభాలు కలుగజేసే శ్రావణమాసం ప్రారంభం

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:



ప్రజలకు సకల శుభాలు కలుగజేసే శ్రావణమాసం గురువారం నుంచి ప్రారంభమైందని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్, అర్చకులు టి.మధుసుధనాచార్యులు గురువారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులకు తెలిపారు.శ్రావణమాసం సందర్భంగా ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభమై 14వ తేదీన సాయంత్రం గోదాదేవి అమ్మవారి పుట్టినరోజు ను పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అలాగే, ప్రతీ శనివారం దేవాలయము నందు సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శ్రావణ బహుళ అష్టమి సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీన శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 5వ తేదీన సాయంత్రం స్థానిక యాదవ సంఘం అధ్వర్యములో ఉట్లు కొట్టుట, గ్రామసేవ కార్యక్రమములు జరపనున్నట్లు వారు చెప్పారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ప్రభుత్వ భూముల్లో వెలుస్తున్న బ్యాంకు వేలంపాట బోర్డులు పట్టా భూములకు బదులు గవర్నమెంట్ భూమిని చూపించి లోన్లు తీసుకున్న ఓ వ్యక్తి

ుతిరుమలాయపాలెం ప్రభాతవార్త ఆగస్టు 13

తిమ్మాయపాలెం మండల కేంద్రంలో ఓ సర్వే నెం విస్తీర్ణం.0.13 కుంటల భూమి ఉండగా ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫుడ్ ఇండస్ట్రీ పేరుతో పట్టణంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యానికి భూమిని తనకా పెట్టి అట్టి భూమిపై లోన్ తీసుకోవడం జరిగింది కానీ లోన్ తీసుకున్న వ్యక్తి సకాలంలో లోన్ రీ పేమెంట్ ను చెల్లించ లేకపోవడం వల్ల బ్యాంకు యాజమాన్యం నోటీసులు జారీ చేసి భూమి వేలం వేస్తామని ప్రకటించారు. బ్యాంకు వారు లోన్ తీసుకున్న వ్యక్తి ఓ సర్వేనెంలో ఉండగా , మరో సర్వే నెంబర్ లో గల గవర్నమెంట్ భూమిలో ఈ భూమి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం వారి ఆధీనంలో ఉందని కొనుటకు అమ్ముటకు వీలులేదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆ భూమిలో బోర్డు పాతటం చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. లోన్ తీసుకున్న వ్యక్తి భూమిని చూపించేటప్పుడు బ్యాంకుకుమార్టిగేజ్ చేయించుకునేటప్పుడు తన పట్టా భూమి చూపిస్తున్నాడా లేదా గవర్నమెంట్ భూమి చూపిస్తున్నాడా అన్న విషయం కూడా మర్చిపోయారు .రెవిన్యూ అధికారులు తక్షణమే అప్రమత్తమై ప్రభుత్వ భూములకు బౌండరీ రాళ్లు వేయించి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుటకు ‾ చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరారు.

## పిఎసిఎస్ అధ్యక్ష పీఠాల కోసం పోటాపోటీ.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 13:

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్ష పదవులు ఈసారి ఎన్నికలు లేకుండా నామినేటెడ్ ద్వారా భర్తీ చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకీ ఆశావాహుల సంఖ్య పెరుగుతున్నట్లు చర్చ సాగుతోంది.అశ్వాపురం మండలంలో అశ్వాపురం,నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలున్నాయి.ఈ రెండు సంఘాల అధ్యక్ష పదవులపై పలువురు అధికార పార్టీ నాయకులు కన్నేయడంతో రాజకీయ వేడి పెరుగుతోంది. ఎవరి స్థాయిలో వారు పావులు కదుపుతూ తమకు అనుకూలంగా ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే స్థానిక శాసనసభ్యులకు పలువురు ఆశావాహులు తమ డేటా అందించినట్లు సమాచారం.నలుగురు నాయకులు ఒకచోట కలిసినా ప్రస్తుతం చర్చంతా సొసైటీ ల అధ్యక్ష పదవి ఎవరికి అన్నదాని పైనే సాగుతున్న పరిస్థితి నెలకొంది.కరవమంటే కప్పకు కోపం,విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఆశావాహులను సమన్వయం చేయడం పార్టీ పెద్దలకు,స్థానిక ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. చివరికి పిఎసిఎస్ అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందో.. ఎవరికి నిరాశ ఎదురవుతుందో వేచి చూడాలి మరి.

## శాశ్వత పరిష్కారం కోసమే భూ సర్వే.. భగత్ వీడులో భూ సర్వే

కూసుమంచి, ఆగస్టు 13 (ప్రభాతవార్త) :



సమగ్ర భూ సర్వేతో భూ యాజమన్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తహసీల్దార్ డీ సైదులు తెలిపారు. గురువారం భగత్ వీడు గ్రామంలో భూ సమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సరిహద్దు, యాజమాన్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్రంలో ప్రతి భూమిని ఆధునిక టెక్నాలజీ, రోవర్స్ సహాయంతో రీ సర్వే చేసి భూ ఆధార్ తో కూడిన యాజమాన్య హక్కులను కల్పించుటకు నిర్ణయించారన్నారు. గురువారం భగత్ వీడు రెవెన్యూ గ్రామంలో పది సర్వే, రెవెన్యూ బృందాలతో రీ సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. భూ సర్వే కు తమ వద్ద ఉన్న భూమికి సంబంధించిన ఆధారాలతో సమాచారం ఇచ్చిన సమయానికి ప్రదేశంపై హాజరై సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ ల్యాండ్ సర్వే రాజేందర్, సర్పంచ్ వసంత లక్ష్మి, సర్వే టీంలు రెవెన్యూ సిబ్బంది, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నేలకొండపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త;

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గురువారం తహసీల్దార్ పి.రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. కమిటీ నాయకులు, టి.వెంగళరావు, కట్ట పద్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దశలవారీ పోరాటాలను రూపొందించి నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న పి.ఆర్.సిని వెంటనే ప్రకటించి 2003 జూలై 1 తేదీ నుండి అమలు చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 6 డిఏ లను వెంటనే చెల్లించడం, సి.పీ.ఎస్ రద్దుచేసి ఓ.పి.ఎస్ ను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, టెట్టు తదితర పరీక్షల నిర్వహణలో న్యాయబద్ధమైన విధానాలు పాటిస్తూ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇ.హెచ్.సి.టి పథకంలో మార్పులు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే దశల వారిగా ఉద్యమాన్ని మరింతగా ఉదృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆర్.అరవింద్ కుమార్, నేలకొండపల్లి యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె. జ్యోతి, తొర్తి గురవయ్య, స్థానిక టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరావు, రామారావు, నాయకులు గోపాలరావు, మురళి, రాంబాబు, ప్రతిమ, వెంకటరమణ, జి.భవాని, బి.నాగేశ్వరావు, బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవి ,గణేష్, చీనా, అనిల్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ˇహర్ ఘర్ తిరంగా ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:



భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఖివందేమాతరం ఖి గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీలో భారత్ మాతా కీ జై, వందేమాతరం నినాదాలతో పట్టణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పట్టా బిక్షపతి, రూరల్ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు కామసాని వీర మధుసూదన్, న్యాయవాది రవికుమార్, మురళీమోహన్ రాజు, కుంజా రామకృష్ణ, బీరా రమేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, మీసాల దుర్గారావు, మునిగేల మహేష్, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ‗ వీరభద్రయ్యకు పలువురు నేతల నివాళి

నేలకొండపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త :



ఆత్మ పాలేరు డివిజన్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగుపర్తి వీరభద్రయ్య దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం అనాసాగరం గ్రామం లోని ఇంటిలో వీరభద్రయ్య చిత్రపటం వద్ద సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ లు వేరువేరుగా వచ్చి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడు జోగుపర్తి వీరభద్రయ్య కుటుంబ సభ్యులను వారు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, నాచేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి వాజిద్, లింగం యలమంద, షేక్.హుస్సేన్, కోటి శ్రీనివాసరావు, అనగాని నరసింహారావు, గొలుసు రవి, చాగంటి మధుసూదనరావు, పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు మృతుడు జోగుపర్తి వీరభద్రయ్య చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

## పద్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర మల్లయ్య సతీమణి పద్మ ఇటీవల మృతి చెందింది. పద్మ నివాసంకు వెళ్లి ఆమె చిత్ర పటంకు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, స్థానిక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్, కాంగ్రెస్ నాయకులు నల్లాని మల్లిఖార్జునరావు, ఎనిక జానకిరామయ్య, మన్నె నగేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, కూరాకుల నాగేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



సఫారీ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తూ తరలిస్తున్న రేషన్ బియ్యంను గురువారం వాహనాలను తనిఖీ చేస్తున్న నేలకొండపల్లి పోలీసులు పట్టుకున్నారు. సఫారీ వాహనంలో మొత్తం 26 బస్తాల్లో సుమారు 13 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న రాయగూడెం గ్రామానికి చెందిన సురేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అక్రమంగా తరలిస్తున్నరేషన్ బియ్యంను పోలీసులు స్వాధీనం చేసుకుని, సఫారీ వాహనమును సీజ్ చేశారు.

# పన్నుల వసూళ్లకు స్పీడ్ పెంచండి

**-డబుల్ అసెస్‌మెంట్లకు చెక్..**
**పెండింగ్ అసెస్‌మెంట్లు పూర్తి చేయాలి**
**-రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందే: మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**



**ఖమ్మం అర్బన్, ఆగస్టు13(ప్రభాత వార్త ):** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పన్నుల వసూళ్లు, ఆస్తుల అసెస్‌మెంట్ల పురోగతిపై ఆయన సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా ప్రతి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) తమ పరిధిలో ప్రత్యేక దృష్టిసారించాలని స్పష్టం చేశారు.

**-వసూళ్లపై ప్రత్యేక నజర్..:**
ప్రతి ఆర్ఐ తమ పరిధిలో పన్నుల బకాయిల వసూళ్లపై క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. పన్నుల వసూళ్లలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పన్నులకు సంబంధించిన సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**-డబుల్ అసెస్‌మెంట్ల తొలగింపు :**
నగరంలో ఉన్న డబుల్ అసెస్‌మెంట్లను గుర్తించి తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న కొత్త అసెస్‌మెంట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అసెస్‌మెంట్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

**-రోజువారీ నివేదిక తప్పనిసరి :**
ప్రతి రోజు చేపట్టిన పన్నుల వసూళ్లు, డబుల్ అసెస్‌మెంట్ల తొలగింపు, కొత్త అసెస్‌మెంట్ల పురోగతికి సంబంధించిన వివరాలను రోజువారీ నివేదిక రూపంలో సమర్పించాలని రెవెన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడకుండా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.



## సింగరేణి సెంట్రల్ వర్క్‌షాప్ పనితీరు మరింత మెరుగుపరచాలి

**కొత్తగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సింగరేణి సెంట్రల్ వర్క్‌షాప్‌లో ఉత్పాదకతతో పాటు నాణ్యత, లాభదాయకతను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని డైరెక్టర్ (ఈ!!ఎం) ఎం.తిరుమలరావు అధికారులను సూచించారు. గురువారం ఆయన సెంట్రల్ వర్క్‌షాప్‌ను సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఫౌండ్రీ, ఫ్యాబ్రికేషన్, మెషిన్ షాప్, క్వాలిటీ విభాగాలను సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న పనుల పురోగతి, పరికరాల తయారీ, నాణ్యతా ప్రమాణాలు, ఉత్పత్తి సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులతో మాట్లాడి విధుల్లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ.. సెంట్రల్ వర్క్‌షాప్ సింగరేణికి అత్యంత కీలకమైన విభాగమని పేర్కొన్నారు. సంస్థలోని ఉపరితల, భూగర్భ గనులు, సీఎచ్‌పీలకు అవసరమైన పరికరాలను నాణ్యతతో తయారు చేసి, ఇతర ప్రాంతాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడంతో పాటు సంస్థకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రత, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఉత్పాదకతను పెంచేందుకు అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే సంస్థ అభివృద్ధి, లాభదాయకత మరింత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఈ!!ఎం) కే.రామ్‌మోహన్, డీజీఎంలు దర్భ శ్రీనివాస్, కే.వేలాద్రి, ఎస్ఈ ఆర్.కేశవరావు, డీవైఎస్ఈలు పి.నాగేశ్వరరావు, వెంకటరాజు, జేఈలు డి.నారాయణరావు, కే.నాగమోహన్, డి.యాదగిరి, జేటీవో సీహెచ్.శ్రీధర్, జేఎస్ఓ జి.శ్రీనివాస్, ఏఐటీయూసీ ప్రతినిధి నరేశ్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.




## కనుమరుగవుతున్న క్రీడా ప్రాంగణాలు

**కల్లూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గత 8 సంవత్సరాలు క్రితం నిర్మించిన క్రీడా ప్రాంగణాలు కనుమరుగవు తున్నాయి. ప్రస్తుతానికి అవి బోర్డులకే పరిమితమయ్యాయి. లక్ష్యానికి తూట్లు పడి నీరుగారుతున్నాయి. మండలంలో 28 గ్రామాలలో ఇవి ప్రభుత్వ నిధులతో నిర్మించగా నిరుపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులు దారుఢ్యం కి తమ ప్రతిభను వ్యక్తపరిచేందుకు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు క్రీడలు మర్చిపోకుండా ఉండేందుకు గత ప్రభుత్వం లక్షలాది రూపాయలతో మండలంలో ఊరుకో ప్రాంగణం నిర్మించగా అవి ఆనవాలుగా మిగిలాయి. మరికొన్ని చోట్ల మాయమై పోయినాయి. గ్రామానికి దూరంగా ఉండటం వాటిని డంపింగ్ యార్డ్ గా మార్చడం, మరి కొన్ని చోట్ల అనుకూలమైన స్థలంలో నిర్మించలేకపోవడం, అదే స్థలం కొనుగోలు కేంద్రాలుగా మరికొన్ని గ్రామాలలో ఉపయోగానికి అనుకూలంగా లేకపోవడం అవి కనుమరుగైపోతున్నాయి. దీనివలన ప్రజాధనం వృధా అయిపోయింది. క్రీడాకారులకు ఆట కిట్లు అందినాయ లేవా లేదా మాయమైపోయినాయా మరోవైపు దారి మళ్లీనట్లు క్రీడాకారుల్లో చర్చలు కొనసాగుతున్నవి. అసలు అవి వచ్చాయో కూడా తెలియదు అంటున్నారు. కొందరు లక్ష ్యం మంచిదే కానీ నిర్వహణ సక్రమంగా లేనందున నీరు గారి పోతుంది. వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని క్రీడాకారు లకు లబ్ధి చేకూరేలా చేయాలని క్రీడాకారులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# క్విజ్‌తో మేధాశక్తికి పదును




**-విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాల వెలికితీతే లక్ష్యం**
**-ఐటీడీఏ స్థాయి క్విజ్ పోటీలను ప్రారంభించిన: పీవో బి.రాహుల్**

**భద్రాచలం,ఆగస్టు 13(ప్రభాతవార్త):** విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, జ్ఞాపకశక్తి, మేధాశక్తిని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో గురువారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలల ఐటీడీఏ స్థాయి క్విజ్ పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనేటప్పుడు ఏకాగ్రతతో ఆలోచించి, మనసు లగ్నం చేసి ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో పరస్పరం జనరల్ నాలెడ్జ్, సబ్జెక్టు సంబంధిత ప్రశ్నలు వేసుకుని సమాధానాలు చెప్పుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని సూచించారు. పోటీలను స్నేహపూర్వకంగా తీసుకోవాలని, గెలు పోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఓటమితో నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో సాధన చేసి, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవాలని సూచించారు .గిరిజన సంక్షేమ శాఖ డీడీ చందన మాట్లాడుతూ.. ఈ నెల 7న పాఠశాలల వారీగా క్విజ్ పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ఒక్కో పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 11న ఏటీడీవో స్థాయిలో పోటీలు నిర్వహించగా 12 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు ఐటీడీఏ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఐటీడీఏ స్థాయి పోటీల్లో ఏజీహెచ్ఎస్ రొంపేడ్ మొదటి స్థానం, ఏహెచ్ఎస్ సర్వారం రెండో స్థానం సాధించాయని తెలిపారు. విజేత పాఠశాలలకు పాఠశాల అభివృద్ధి కోసం ప్రోత్సాహక నగదు బహుమతులు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, బీఈడీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భవాని, భద్రాచలం ఏటీడీవో రాధమ్మ, వైరా ఏటీడీవో రమేష్, ఏసీఎంవోలు రమేష్, రాములు, క్విజ్ మాస్టర్లు, సీనియర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అవయవ దానం మరో జీవితానికి ప్రాణం

**-మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నరేందర్**
**-ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం**




**ఖమ్మం వైద్య విభాగం, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరు అవయవ దానం చేయడంతో మరో జీవితానికి ప్రాణం పోసి వారి కుటుంబంలో ఆనందం నింపుతుందని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ అన్నారు. గురువారం ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ఏదో ఒక రకంగా జరుగుతున్న ప్రమాదాల్లో వారి అవయవాలను మరొకరికి ముందుగానే దానం చేయడంతో మరొక కుటుంబంలో ఏదో ఒక అవయవం ద్వారా వారికి మళ్లీ పునర్జన్మను కల్పించిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరు కూడా అవయవ దానం చేయడంలో యువకులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఏదో ఒక సంఘటనలో తమ అవయవాలను కోల్పోయి భూమిలో కలిపేందుకు సిద్ధపడుతున్న తరుణంలో అదే అవయవాన్ని మరొక వికలాంగుడికి ఇస్తే వారికి పునర్జన్మ కల్పించిన వారమవుతామని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు కూడా గుర్తుంచుకొని ప్రజల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు. వీటికి ప్రత్యేకంగా స్వచ్ఛంద సేవ సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.బి.కిరణ్ కుమార్, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ డా.ఎల్.కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, జిల్లా న్యాయమూర్తి దేవి మానస, నర్సింగ్ అధికారులు, ఖమ్మం బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# సోషలిస్టు విప్లవ యోధుడు.. ఫిడేల్ కాస్ట్రో



**కొణిజర్ల ఆగస్టు 13 ప్రభాత వార్త:**

అమెరికా ఆధిపత్య దురహంకారంతో.. ప్రజలు కడు పేదరికంలోకి కూరుకొని పోయి ఆకలి కేకలతో అల్లాడుతున్న ధైన్యాన్ని కల్లార చూసిన ఫిడేల్ క్యాస్ట్రో చెలించిపోయి..నాటి అగ్రరాజ్య సామ్రాజ్యవాధాన్ని కూకటి వేళ్ళతో అంతం చేయాలని కంకణం కట్టుకొని సోషలిస్ట్ విఫలవాన్ని రచించి అమెరికాను గజగజలాడించి, ప్రజలను స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేలా చేసిన సోషలిస్టు విప్లవ యోధులు వీడియోలు క్యాస్ట్ అని పలువురు కమ్యూనిస్టు నాయకులు కొనియాడారు.. గురువారం నాడు మండల కేంద్రమైన సంక్రాంతి భవన్లో.. ఫిడెల్ కాస్ట్రో శతజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో భాగంగా ఫిడేల్ కాస్ట్రో చిత్రపటానికి సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు తాతా వెంకయ్య గ పూలమాల వేశారు. అనంతరం మోత్కూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ క్యూబా సోషలిస్ట్ విప్లవ నేత సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటయోధుడు ఫిడేల్ కాస్ట్రో శతజయంతిని ఆగస్టు 13న ప్రపంచంలోని పురోగామి శక్తులన్నీ ఎంతో స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 1926 ఆగస్టు 13న క్యూబాలోని చిన్న పట్టణంలో జన్మించిన కాస్ట్రో 2016 నవంబర్ 25న రాజధాని హవానాలో మరణించారు. తొంభయేండ్ల నిండు జీవితంలో కాస్ట్రో క్యూబా ప్రజలకే కాకుండా విశ్వ మానవాళికి చేసిన సేవలు, అందించిన స్ఫూర్తి అద్వితీయ మైనవి. సహచరుడు చే గువేరా, సోదరుడు రావుల్ కాస్ట్రో తదితరులతో కలిసి ఆయన 1959లో క్యూబాలో విప్లవాన్ని సాధించడం ద్వారా, అమెరికా తన "పెరటి దొడ్డి"గా భావిస్తున్న లాటిన్ అమెరికా ఖండంలో విప్లవాలకు తలుపులు తెరిచాడు. కాస్ట్రో కృషి క్యూబాకు మాత్రమే పరిమితమైనది కాదు. క్యూబా విప్లవ సాధనలోనూ, అక్కడ సోషలిజం నిర్మాణంలోనూ, అంతర్జాతీయంగా వలస విముక్తి పోరాటాలకు ప్రత్యక్ష, పరోక్ష సాయాన్ని అందించడంలోనూ, ప్రపంచంలో ఎక్కడ విపత్తులు జరిగినా అక్కడికి క్యూబా వైద్యులను, సహాయక సిబ్బందిని పంపించి ప్రజలకు సేవలందించడంలోనూ, లాటిన్ అమెరికా ఖండంలో సామ్రాజ్యవాద వ్యతిరేక కూటముల ఏర్పాటులోనూ కాస్ట్రో చేసిన ఎనలేని కృషి ఆయన్ను గొప్ప అంతర్జాతీయ నేతగా, విశ్వమానవాళి సంక్షేమాన్ని కాంక్షించే మానవతా వాదిగా నిలిపాయి. శతజయంతి సందర్భంగా ఫైడల్ కాస్ట్రో విశ్వమానవాళికి చేసిన సేవలను స్మరించుకోవడంతోపాటు ఆయన అందించిన విప్లవ వారసత్వాన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేక స్ఫూర్తిని నేటి యువ తరానికి అందేలా చేయడం అవసరం. అందునా ప్రపంచ మంతటా, మన దేశంలోనూ మితవాద శక్తుల రాజకీయ కుట్రలపై జెన్‌జి తరం తిరుగుబాటు చేస్తున్న ఈ సమయంలో ఇది మరింత అవసరం అని అన్నారు. క్యూబాలో విప్లవం సాధించే నాటికి కాస్ట్రో 33 ఏండ్ల యువకుడు. విద్యార్థి దశ నుండే ఆయన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఎక్కుపెట్టాడు. క్యూబాలోని వనరులన్నిటిపై అమెరికా సామ్రాజ్యవాదులు పెత్తనం సాగిస్తూ ప్రజలను పీల్చిపిప్పి చేస్తుండడం, దీనికి నిరంకుశ క్యూబా పాలకులు వత్తాసు పలకడం నాటి యువతరం సహించలేక పోయింది. ఈ దోపిడీ విధానాలపై పోరాట బావుటా ఎగురవేసింది. కాస్ట్రో అనేక పోరాటాల్లో పాల్గొన్నాడు, నాయ కత్వం వహించాడు. అమెరికా సాయంతో ఆ పోరాటాలను నిరంకుశంగా అణచివేస్తున్న పాలకులపై సాయుధ తిరగుబాటే మార్గమని భావించిన యువకులు ఆయుధాల కోసం సైనిక స్థావరాలపై దాడులు చేశారు. నాటి క్యూబా నియంత బాటిస్టా సైన్యం ఎనభై మంది యువకులను ఊచకోత కోసి చంపింది. కాస్ట్రోను అరెస్టు చేసి విచారణ చేపట్టినప్పుడు ఆయన తన తరఫున కోర్టులో తనే వాదించుకుంటూ తన పోరాటాన్ని సమర్థించుకున్నాడు. సాహసంగా అనిపించినా ఇది సరైందని కాలమే నిర్ణయిస్తుంది, "చరిత్ర నన్ను నిర్దోషిగా ప్రకటిస్తుంది," అని కాస్ట్రో న్యాయమూర్తి ముందు ధైర్యంగా ప్రకటించాడు. క్యూబా విప్లవం క్యాస్ట్రో నాయకత్వంలో విజయవంతమైన తర్వాత ఆ దేశంలో మౌలిక సదుపాయాలను విద్య వైద్యం ప్రధానంగా దృష్టి పెట్టినటువంటి పరిస్థితి మనం చూశాం దశాబ్దాల కాలంగా క్యూబా ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయటానికి ఆ దేశ అధ్యక్షుడుపై వందల సంఖ్యలో దాడులు నిర్వహించటం క్యూబా దేశానికి ఇతర దేశాల నుంచి సహాయం అందకుండా నిర్బంధాన్ని ప్రయోగించటం ఇప్పటివరకు చేస్తూనే ఉంది అమెరికా తన జీవితకాలంలో ఏనాడు కూడా సామ్రాజ్యవాదానికి లొంగక పోగా మరిన్ని దేశాలను సామ్రాజ్యవాద వ్యతిరేక కూటమిగా ఏర్పాటు చేసేదాని కొరకు తన జీవితాంతం కృషి చేసినటువంటి మహానాయకుడు ఫైనల్ కాస్ట్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పుప్పాల రమేష్, తేళ్ళూరి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

**ఏన్కూరు, ఆగస్టు 13, ప్రభాత వార**

:దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ..విద్యారంగ..పెన్షనర్ల..కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ కుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు ఎస్.పీ.సీ నాయకులు డీఎస్ నాగే శ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు డిమాండ్ల సాధన కోసం యుఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పో రాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా.. ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీ లు ధరించి నిరసన తెలిపారు. రెండవ దశలో భాగంగా..మండల కేంద్రమైన ఏనుకూరు ప్రధాన సెంటర్ నుండి ఉపా ధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పీ.సీ నాయకులు ప్లెక్సీ తో ప్రదర్శనతో బయలుదేరి మండల తహసిల్దా ర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యు.ఎస్.పీ.సీ నాయకులు మండల తహసిల్దార్ శేషగి రిరావు కి మెమోరాండాన్ని అందజేశారు. అట్టి మెమోరాండాన్ని మీ ద్వారా ముఖ్యమంత్రికి అందజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా యు.ఎస్.పీ.సీ నాయకులు డిఎస్.నాగేశ్వర రావు.. వెంకటప్పయ్య..హతీరామ్ మాట్లాడు తూ..పీ.ఆర్.సీ గడువు ముగిసి..మూడేళ్లయినా అమలు చేయడం లేదని..గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు డీఏలు పెండింగ్ ఉన్నాయని. .ఉపాధ్యాయ..ఉద్యోగుల పెన్షనర్ల బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయని వారు తెలిపా రు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డి.ఎస్.సీ. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయడం లే దని..హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయడం లేదని..ఆశాస్త్రీయం గా ఉన్న నెంబర్ 25 జీవో ను సవరించాలని.. పర్మనెంట్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని..గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న పండిట్స్..పీఈటి పోస్టులు..అప్ గ్రే డ్ చేసి పదోన్నతి కల్పించాలని..పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని..సీఆర్ టీలు..కేజీబీవీ..కాంట్రాక్ట్ టీచర్లకు మి నిమం బేసిక్ పే స్కేల్ ఇవ్వాలని..కేజీబీవీ..యు.ఆర్.ఎస్..సమగ్ర శిక్ష ఉద్యోగుల 25 రోజుల సమ్మె కాల జీతం చెల్లిం చాలని..కేజీబీవీ..సీఆర్.టీ మోడల్ స్కూల్..గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించు కోవ డం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగ.. పెన్షనర్ల సమస్య లు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు..29వ తేదీన హైదరాబాదులో మహాధర్న నిర్వహించనున్నా మని..అప్పటికి సమస్యలు పరిష్క రించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో..అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో యుఎస్.పీ.సీ జిల్లా..మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు బీ.రామ్ చంద్, మూడ్ పుల్లయ్య, నరసయ్య ప్రధా నోపాధ్యాయులు లక్ష్మ్ వం, జీ. నాగరాజు, నాయంకాంలం రాఘవరావు, శంకర్ రావు, శ్రీదేవి, నరసింవశోరావు, శ్యాంకంవార్, బీ. సింగ్య, వెంకటరమణ, శారదాబాయి, బీ.రవి, బోడ సక్రాం, గోపాల్, శ్రీకాంత్, నరసింహారావు, శివ, దేవి, రాజేశ్వరి, శ్రీనివా స్, కారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

**కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**

కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉపా ధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్య క్రమం నిర్వహించారు. యు ఎస్ పి సి రెండవ దశ నిరసన కార్యక్రమంలో భాగంగా 28 డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లతో కూడిన మెమోరాండంను తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, టిపి టిఎఫ్ మండల అధ్యక్షులు బి. నాగు, ప్రధాన కార్యదర్శి కే. దేవేందర్, టి జి టి టి ఎఫ్ మండల అధ్యక్షులు దేవల, సీనియర్ ఉపాధ్యాయులు శేషయ్య, రవి, వీరభద్రం, వేణు, రమేష్, ధరావత్ శ్రీను, డి. మల్సూర్, డిటి, ఆర్ ఐ, జీపీవో లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



**మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు 13:**

నిరు పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మణుగూరు మండలం చినరాయిగూడెంలో లబ్ధిదారురాలు మడకం సారమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌కు ఉపాధ్యాయుడు వేధింపులు

**కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**

ముచ్చర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యువతి పై అదే పాఠశాలకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధిత యువతి డిఇఓ కు ఫిర్యాదు చేసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన భార్యకు ఉద్యోగం ఇప్పించాలనే ఉద్దేశంతో ఈ యువతి విధులకు ఆటంకం కలిగిస్తూ తరగతి గదిలోకి వచ్చి సెల్ ఫోన్‌తో ఫోటోలు, వీడియోలు తీస్తూ ఆమెను బెదిరిస్తున్నారని బాధిత ఇన్‌స్ట్రక్టర్ డీఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులతో తనపై తప్పుడు ప్రచారం చేయిస్తూ, పిల్లలను తన తరగతి గది నుండి బలవంతంగా మొదటి తరగతి గదుల్లోకి మారుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ వేధింపుల వల్ల తన విధులు నిర్వహించడం కష్టంగా మారిందని ఆమె వాపోయారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తన విధులకు రక్షణ కల్పించాలని ఆమె విద్యాశాఖ అధికారులను కోరారు. ఉపాధ్యాయు డిని ప్రభాతవార్త వివరణ కోరగ . యువతి తనపై చేసిన ఫిర్యాదులో ఎంత మాత్రం వాస్తవం లేదన్నారు. యువతి తన సోదరి తో సమానం అన్నారు.

## వీధిలైట్లు వేస్తుండగా విద్యుత్ షాక్..

**ఏన్కూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :**

తిమ్మారావుపేట గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై ప్రైవేట్ ఎల క్ట్రీషియన్ (మోహన్)స్తంభం పై నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసే పనుల్లో .ఎర్రబోడు తండా కు చెందిన ఎలక్ట్రీషి యన్ మోహన్ స్తంభం ఎక్కి పనిచేస్తుండగా..అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావ డంతో షాక్‌కు గురయ్యా డు. దీంతో అదుపు తప్పి స్తంభం పై నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతని వెంట నే చికిత్స నిమిత్తం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీ ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. మోహన్ కు ప్రమాదం జరిగిందని..విద్యుత్తు శాఖ అధికారు లకు సమాచారం ఇచ్చినా గాని..ఎవరు కూడా రాకపోవడంతో మోహన్ కుటుంబ సభ్యులు..గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ..తిమ్మారావుపేట గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట ప్రధాన రహ దారిపై ఆందోళన నిర్వహించారు. బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.